

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

## ఇంటర్ ఫలితాల్లో 'న్యూక్లియస్' ప్రభంజనం



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 107 | శుక్రవారం 17 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3

# ఇదేం రాక్షస మనస్తత్వం?



**తల్లిని తరిమేశారు.. చెల్లిని గెంటేశారు.. దేవుడంటే భక్తి లేదు.. దేశమంటే ద్వేషం**

**రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు జగన్‌పై మంత్రి లోకేశ్ ట్వీట్**

'తల్లిని తరిమేశారు.. చెల్లిని గెంటేశారు.. దైవం అంటే భక్తి లేదు.. దేశమంటే ద్వేషం.. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటారు. ఉద్యోగాలొస్తాయంటే ఉసూరుమంటూ ఏడుస్తారు. నిలువెల్లా స్వార్థం.. మనసంతా విధ్వంసంతో రప్పారప్పా నరుకుతాం.. అమరావతిని మార్చేస్తాం.. కట్టినవన్నీ కూల్చేస్తాం. కంపెనీలన్నీ వెళ్లగొడతాం.. ఏమిటీ దుర్మార్గ పనులు జగన్మోహన్‌రెడ్డి గారూ..!' అని మంత్రి లోకేశ్ నిలదీశారు. దేశ రక్షణకు అధునాతన బోట్లు తయారుచేసే కంపెనీ రాష్ట్రానికి వస్తే స్వాగతించాల్సింది పోయి.. తరిమేస్తానంటారా.. ఇదేం రాక్షస మనస్తత్వమని 'ఎక్స్'లో మండిపడ్డారు. మత్స్యకారుల పిల్లలకు వెయ్యికిపైగా ఉద్యోగాలు వస్తాయంటే ఆనందించాల్సింది పోయి, అడ్డుకుంటాననడం ముమ్మాటికీ సైకోయిజమేనన్నారు.

# శ్రీవాణి నిధులతో 5000 ఆలయాలు..



**ఆలయాల్లో తిరుమల తరహాలో అన్నప్రసాద వితరణ చేయాలన్న సీఎం**

**దేవాదాయ భూముల రక్షణకు బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ వినియోగించాలని ఆదేశం**

**రాష్ట్రంలోని 22 ప్రముఖ దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు రూపొందించాలని సూచన**

**దేవాలయాల సమీప ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్న సీఎం**

రాష్ట్రవ్యాప్తంగా శ్రీవాణి నిధుల వినియోగంతో 5 వేల దేవాలయాలను రాబోయే రెండేళ్లలో పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ ఆలయాల నిర్మాణ పనుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఒక రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో దేవాదాయ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

# ఏపీకి మరో భారీ పెట్టుబడి..

**రూ.8,175 కోట్లతో లిథియం బ్యాటరీ ఫ్యాక్టరీ**

- రాంబిల్లిలో లిథియం అయాన్ బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటు
- రూ.8,175 కోట్ల పెట్టుబడితో వారీ ఎనర్జీ ఫ్యాక్టరీ
- పరిశ్రమ కోసం 300 ఎకరాల భూమిని కేటాయించిన ప్రభుత్వం
- ఈ పరిశ్రమ ద్వారా 3,000 మందికి ఉపాధి అవకాశం
- 2027 జులై నాటికి తొలి దశ పూర్తి చేయడమే లక్ష్యం

# ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య కాల్పుల విరమణ..

**ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ**

**ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో హెజ్బొల్లాపై దాడుల నిలిపివేత**

**దశాబ్దాల తర్వాత అమెరికా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల చర్చలు**

**దక్షిణ లెబనాన్‌లో 642 మంది భారత శాంతి సైనికులు**



ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య 10 రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాల సరిహద్దుల్లో పెరిగిన ఘర్షణలను తాత్కాలికంగా చల్లార్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. వాషింగ్టన్ కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 5 గంటల నుంచి ఈ ఒప్పందం అమల్లోకి వచ్చింది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ అవున్‌లతో తాను మాట్లాడిన తర్వాతే

# ఏపీలో పలువురు మున్సిపల్ కమిషనర్లకు స్థానచలనం

**మొత్తం 17 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

**నరసరావుపేట, కర్నూలుకు కొత్త మున్సిపల్ కమిషనర్లు**

**విశాఖ, గుంటూరు కార్పొరేషన్లలోనూ కీలక మార్పులు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ పరిపాలన శాఖలో భారీగా మార్పులు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న 17 మంది అధికారులను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు (జీవో ఆర్టీ నెం. 414) జారీ చేసింది. పరిపాలనాపరమైన కారణాలతో ఈ బదిలీలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఈ బదిలీల్లో భాగంగా పలువురు కీలక అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్‌గా ఉన్న బి. రమ్య కీర్తనను నరసరావుపేట మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (దక్షిణం) జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడిని గుంటూరు మున్సిపల్

# నారా లోకేష్‌తో వీహెచ్‌పీ నేతల భేటీ..



**మంత్రి లోకేష్‌ను కలిసిన విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు**

**గోసంరక్షణ, ఆలయ భూముల పరిరక్షణపై కీలక వినతులు**

**గత ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేస్తామని లోకేష్ హామీ**

**ధార్మిక కార్యక్రమాలకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్న వీహెచ్‌పీ**

**హిందూ ధర్మ పరిరక్షణకు పూర్తి సహకారం అందిస్తామన్న మంత్రి**

రాష్ట్రంలో హిందూ ధర్మ పరిరక్షణ, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ప్రకటించింది. ఈ మేరకు వీహెచ్‌పీ ముఖ్య నేతలు నేడు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# సింగపూర్ వెళుతున్న మంత్రులతో సీఎం చంద్రబాబు సమావేశం



**ఈ నెల 21 నుంచి సింగపూర్‌లో పర్యటించనున్న ఏపీ మంత్రులు**

**పాలన, శాంతిభద్రతలు, పర్యాటకంపై అధ్యయనం చేయనున్న బృందం**

**పర్యటనపై 9 మంది మంత్రులకు దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు**

**ఉత్తమ విధానాలను గుర్తించి ఏపీలో అమలు చేయాలని సూచన**

ఆంధ్రప్రదేశ్‌లో పాలన, మౌలిక సదుపాయాల కల్పనలో అత్యుత్తమ విధానాలను అమలు చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రానికి చెందిన 9 మంది మంత్రుల బృందం సింగపూర్‌లో పర్యటించనుంది. ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఈ పర్యటన కొనసాగుతుంది.

నంది పత్రిక
శుక్రవారం 17 - 04 -2026

# సింగపూర్ వెళుతున్న మంత్రులతో సీఎం చంద్రబాబు సమావేశం

సింగపూర్‌లోని అధునాతన పాలనా వ్యవస్థ, శాంతిభద్రతల నిర్వహణ, రోడ్లు, పర్యాటక రంగాలను సమగ్రంగా అధ్యయనం చేయడమే ఈ పర్యటన యొక్క ప్రధాన లక్ష్యం. ఈ పర్యటన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మంత్రుల బృందంతో ప్రత్యేకంగా సమావేశమై పలు సూచనలు చేశారు. మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, జనార్దన్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సింగపూర్‌లోని పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాలని, అక్కడి విజయవంతమైన విధానాల్లో వేటిని ఏపీలో అమలు చేయవచ్చో గుర్తించాలని సీఎం సూచించారు. తెలుసుకున్న ఉత్తమ విధానాలను రాష్ట్రానికి తిరిగి వచ్చాక అందరితో పంచుకుని, వాటి అమలుకు కృషి చేయాలని చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. ఈ పర్యటన ద్వారా సింగపూర్ తరహాలో అత్యుత్తమ పాలన, మౌలిక వసతులు, పర్యాటకాన్ని ఏపీలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# నారా లోకేష్‌తో వీహెచ్‌పీ నేతల భేటీ..

రాష్ట్రంలో హిందూ ధర్మ పరిరక్షణ, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ప్రకటించింది. ఈ మేరకు వీహెచ్‌పీ ముఖ్య నేతలు నేడు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గోసంరక్షణ, దేవాలయ భూముల పరిరక్షణ, పురాతన ఆలయాల పునరుద్ధరణ వంటి పలు కీలక అంశాలపై వారు మంత్రితో చర్చించారు. వీహెచ్‌పీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్, వారికి పలు హామీలు ఇచ్చారు. మంత్రి లోకేష్‌ను కలిసిన వారిలో విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్ఎస్ఎస్ కార్యకర్త దొరస్వామి, ఏపీ వీహెచ్‌పీ కోశాధ్యక్షుడు వలిపర్తి దుర్గా ప్రసాద్ రాజు, ఏపీ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాథ్ ఉన్నారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ నేతలు పలు కీలక అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో డ్రగ్స్‌పై ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యల తరహాలోనే, అక్రమ గోరవాణా, గోవధపై కూడా ఉక్కుపాదం మోపాలని వారు విజ్ఞప్తి చేశారు. గోసంరక్షణ కోసం మరిన్ని గోశాలల నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. దేవాలయాల నిర్వహణ, భూముల పరిరక్షణపై కూడా వారు పలు సూచనలు చేశారు. ఆలయాలను కేవలం పూజా స్థలాలుగానే కాకుండా, ధార్మిక ప్రచారం, సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రంగా మార్చాలని సూచించారు. ధార్మికతకు భంగం కలగకుండా ఆలయ భూములపై ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని కోరారు. దీర్ఘకాలిక లీజు విధానాన్ని సవరించాలని, అన్యాక్రాంతమైన భూములను వెంటనే స్వాధీనం చేసుకుని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో హిందువులపై బనాయించిన అక్రమ కేసులను తక్షణమే తొలగించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, పీఠాధిపతులు, ధార్మిక పెద్దలతో పూర్తిస్థాయి ధార్మిక పరిషత్తును ఏర్పాటు చేయాలని సూచించారు. వీహెచ్‌పీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. గత ప్రభుత్వంలో హిందూ భక్తులపై పెట్టిన అక్రమ కేసులను కచ్చితంగా తొలగిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణకు, ధార్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. హిందూ సమాజంలో భక్తిభావాన్ని పెంపొందించేందుకు వీహెచ్‌పీ చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ఏపీకి 38, తెలంగాణకు 26 సీట్లు.. డీలిమిటేషన్‌పై అమిత్ షా కీలక ప్రకటన

**లోక్‌సభ స్థానాల పునర్విభజనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ**

**డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని స్పష్టత**

**ఏపీలో 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కి సీట్లు పెరుగుతాయని వెల్లడి**

**ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అమిత్ షా విమర్శ**

**జనాభా ప్రాతిపదికన విభజనను వ్యతిరేకిస్తున్న దక్షిణాది నేతలు**



లోక్‌సభ స్థానాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా గురువారం లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. డీలిమిటేషన్ తర్వాత దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ సీట్లు తగ్గవని, పైగా సంఖ్యాపరంగా, నిష్పత్తి పరంగా కూడా పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కి పెరుగుతాయని నిర్దిష్ట లెక్కలతో సహా వివరించారు. మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. లోక్‌సభ మొత్తం సీట్ల సంఖ్యను పెంచిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల సీట్లు కూడా పెరుగుతాయని తెలిపారు. కర్ణాటకలో 28 నుంచి 42కి, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయన్నారు. ప్రస్తుతం 543 సీట్లున్న లోక్‌సభలో ఐదు దక్షిణాది రాష్ట్రాలకు 129 స్థానాలు (23.76 శాతం) ఉండగా, సభ విస్తరణ తర్వాత 195 స్థానాలకు (సుమారు 23.97 శాతం) పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఈ అంశంపై ప్రజల్లో అనవసర భయాలు సృష్టిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. లోక్‌సభ సీట్ల సంఖ్యను దాదాపు 816 నుంచి 850కి పెంచి, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. అయితే, జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజన చేపడితే, జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనివల్ల పార్లమెంటులో తమ ప్రాతినిధ్యం, ప్రాధాన్యత తగ్గుతుందని వాదిస్తున్నాయి. ఈ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకతాటిపైకి రావాలని, జనాభాతో పాటు రాష్ట్రాల స్థూల దేశీయోత్పత్తి (జీఎస్డీపీ) వంటి ఆర్థిక సూచికలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. మరోవైపు, ఈ బిల్లును ప్రస్తుత రూపంలో ఆమోదిస్తే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం మాట్లాడుతూ, తొలుత సీట్లు పెరిగినట్లు కనిపించినా, భవిష్యత్తులో జరిగే డీలిమిటేషన్ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాల వాటా తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతానికి ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని, అన్ని రాష్ట్రాల సీట్లు పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ చర్చల నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే విషయంపై ఉత్కంఠ నెలకొంది.

# విశాఖ ఘటన... యువతి ఆత్మహత్య కేసులో ఆరుగురు అరెస్ట్

విశాఖపట్నం నగరంలో తీవ్ర కలకలం రేపిన ఘటనలో, స్నేహితులు తనపై దాడి చేశారన్న అవమానభారంతో ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. పుట్టినరోజు వేడుకలో జరిగిన ఈ ఘోరానికి సంబంధించి ఆరుగురు స్నేహితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. జోడుగుళ్లపాలెంకు చెందిన శాంతికుమారి (27) తన స్నేహితులతో కలిసి ఏప్రిల్ 14న రాత్రి విశాలాక్షినగర్‌లోని ఓ లాడ్జిలో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంది. ఈ పార్టీలో అందరూ మద్యం సేవించారు. ఈ క్రమంలో, తన గురించి శాంతికుమారి తప్పుడు ప్రచారం చేస్తోందని సాయికిరణ్ అనే స్నేహితుడు ఆరోపించడంతో వారి మధ్య గొడవ మొదలైంది. మాటామాటా పెరగడంతో ఆగ్రహానికి లోనైన సాయికిరణ్, యశ్వంత్, లక్ష్మీ సౌజన్య కలిసి శాంతికుమారిపై దాడి చేశారు.

స్నేహితుల దాడితో తీవ్ర మనస్తాపానికి గురైన శాంతికుమారి, లాడ్జిలోని మరో గదిలోకి వెళ్లి తలుపు వేసుకుంది. ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన స్నేహితులు తలుపులు పగలగొట్టి చూడగా, ఆమె ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. వెంటనే ఆసుపత్రికి తరలించినా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

# అమెరికాపై ట్రంప్ దురాగతాలు!

జాతుల, సమాజాల భవితవ్యాలను నిర్మించడంలో వ్యక్తుల పాత్రకు తక్కువ ప్రాధాన్యాన్ని ఇవ్వడం చరిత్రకారులకు పరిపాటి. బ్రిటిష్ చరిత్రకారుడు ఈ.హెచ్.కార్ తన 'చరిత్ర అంటే ఏమిటి?' అన్న పుస్తకంలో చరిత్రను 'మంచి', 'చెడు' వ్యక్తుల కథలుగా కుదించివేసే చరిత్ర రచనా పద్ధతిని తిరస్కరించారు. చరిత్ర అనేది కేవలం నిష్పాక్షిక వాస్తవాల సమాహారం కాదని, అది వర్తమానానికి, గతానికి మధ్య జరిగే ఒక 'అంతులేని సంభాషణ' అని, అది తరచుగా చరిత్రకారుడి సొంత దృక్పథం ద్వారా రూపు దిద్దుకుంటుందని కార్ వాదించారు. 'మానవులు తమ చరిత్రను తామే సృష్టించుకుంటారు, కానీ వారు దానిని తమకు నచ్చినట్లుగా సృష్టించుకోరు. వారు దానిని తాము ఎంచుకున్న పరిస్థితులలో కాకుండా ఇప్పటికే ఉన్న, గతం నుంచి ఇవ్వబడిన, సంక్రమించిన పరిస్థితులలో సృష్టించుకుంటారు' అని కార్ల్ మార్క్స్ అన్నారు. అయినప్పటికీ కొన్ని సందర్భాలలో వ్యక్తులు మంచికో, చెడుకో చరిత్ర నిర్మాణంలో కీలక, నిర్ణయాత్మక పాత్ర వహిస్తారు. మనం నివసిస్తున్న ఈ కాలపు చరిత్రను ప్రభావితం చేస్తున్న వ్యక్తులలో డోనాల్డ్ ట్రంప్ మరెవ్వరి కంటే ప్రముఖుడు. అమెరికా అధ్యక్షుడిగా ఆయన ఉత్థానాన్ని విస్తృత ఆర్థిక వ్యవస్థలో విస్తృత మార్పులు, సాంకేతికతల్లో వినూత్న పురోగతి నేపథ్యంలో అర్థం చేసుకోవాలి. ఆర్థిక వ్యవస్థల ప్రపంచీకరణ పర్యవసానాల పట్ల శ్వేతజాతి అమెరికన్ కార్మిక శ్రేణుల్లో తీవ్ర నిరాశానిరుత్సాహాలు నెలకొనడంతో పాటు నవ నవీన వార్తా మాధ్యమాలు సుసాధ్యం చేసిన విశేష ప్రచారం లేని పక్షంలో డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయ్యేవాడే కాదు. అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత కోట్లాది వ్యక్తుల అదృష్ట దురదృష్టాలను అతడు నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్నాడు. 2026లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ కాకుండా మరో వ్యక్తి ఉన్నట్టయితే ఇజ్రాయెల్ ప్రోద్బలంతో అమెరికా పశ్చిమాసియాలోని ఇరాన్ పైకి యుద్ధానికి వెళ్లి ఉండేదేకాదు. అపార ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించి ఉండేది కాదు. అలాగే పశ్చిమాసియా వెలుపలి దేశాలలో చమురు, వంటగ్యాస్, ఎరువుల ధరలు పెరిగి ఉండేవే కావు. ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధానికి దిగడం ద్వారా ప్రపంచానికి ట్రంప్ చేసిన చెరుపు కంటే, పదిహేను నెలల క్రితం రెండోసారి అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం అతడు తన సొంత దేశానికి చేసిన హానిపై ఈ కాలమ్‌లో దృష్టి పెట్టదలుచుకున్నాను. 'అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేస్తాను' అని హామీ ఇచ్చిన ట్రంప్, అదే దేశాన్ని అనేక విధాలుగా బలహీనపరిచాడు. కనీసం ఏడు ముఖ్య మార్గాలలో అమెరికాను అతడు భ్రష్టపరిచాడు. ట్రంప్ తన దేశానికి వ్యతిరేకంగా పాల్పడిన దురాగతాలలో మొదటిది ప్రభుత్వ పరిధిలో విధాన నిర్ణయాలు తీసుకునే ప్రక్రియపై దాడి. అమెరికా అధ్యక్షుడు వెస్ట్ మినిస్టర్ తరహా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధానమంత్రి కంటే సాంకేతికంగా మహా శక్తిమంతుడే అయినప్పటికీ విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ఇతరులను తప్పనిసరిగా సంప్రదించవలసి ఉంటుంది. అయితే ట్రంప్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునేందుకు, ఏకపక్షంగా వ్యవహరించేందుకే ప్రాధాన్యమిచ్చాడు. జాతీయ చట్టసభ కాంగ్రెస్‌ను బేఖాతర్ చేయడంతో పాటు సొంత కేబినెట్‌ను సైతం విశ్వాసంలోకి తీసుకోకుండానే నిర్ణయాలు చేయడం ఆయనకు పరిపాటి అయింది. వెనెజువెలా, ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రకటించడమే అందుకు నిదర్శనం. అమెరికాపై ట్రంప్ దాడులలో రెండోది నిష్పక్షపాత కార్యనిర్వాహక శాఖ అనే భావన పట్ల బద్ధ వ్యతిరేకత చూపడం. న్యాయశాఖను తన ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఉపయోగించడమే ఇందుకు నిదర్శనం. చట్టం ప్రకారం నడుచుకున్న నిజాయితీపరులు అయిన అధికారులను సైతం వేధించేందుకు న్యాయశాఖను ట్రంప్ దుర్వినియోగపరిచాడు. తన విధానాలతో ఏకీభవించని పౌరులను బెదిరించేందుకు డెమొక్రాట్ల పాలనలో ఉన్న రాష్ట్రాలకు ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెంట్లను ట్రంప్ నిరంతరాయంగా పంపుతున్నాడు. యుక్తాయుక్త విచక్షణ, న్యాయనిష్ఠతో కాకుండా పగ తీర్చుకోవడం, ప్రతీకారానికి పాల్పడడానికే ట్రంప్ పాలన ప్రాధాన్యమిస్తోంది. కక్షలు, కార్పణ్యాలు ఆయన నిర్ణయాలను బాగా ప్రభావితం చేస్తున్నాయి. ట్రంప్ తన దాడులలో అమెరికా సైన్యాన్ని సైతం మినహాయించలేదు. ఇది అమెరికాకు వ్యతిరేకంగా ఆయన మూడో దురాగతం. చట్టం ప్రకారం అధ్యక్షుడి నుంచి సైనికాధికారులు ఆదేశాలు తీసుకోవలసి ఉంటుంది. సైనిక వృత్తిలో ఉన్నవారు ఏ ఒక్క నిర్దిష్ట రాజకీయవేత్తకే కాకుండా ఏ రాజకీయ పార్టీ పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించడం పూర్తిగా నిషిద్ధం. ఈ సంప్రదాయాన్ని ట్రంప్ ఉల్లంఘించాడు. తన పుట్టినరోజు సందర్భంగా వాషింగ్టన్‌లో సైనిక కవాతును నిర్వహించాడు. ఇటీవల సైనిక దళాల ప్రధాన అధికారికి ఉద్వాసన చెప్పేందుకు తన రక్షణ మంత్రికి ట్రంప్ అనుమతినిచ్చాడు. జెండర్, జాతి వివక్షలకు తావు లేకుండా సైనిక దళాలలో ప్రమోషన్లను ప్రోత్సహించడమే బర్తరఫ్ అయిన ఆర్మీ చీఫ్ నేరమయిపోయింది! ట్రంప్ దాడులలో నాల్గవది పత్రికా స్వాతంత్ర్యంపై జరుగుతోంది. తనకు, తన పాలనా విధానాలకు అనుకూలంగా వ్యవహరించాలని పలు మీడియా సంస్థల యజమానుల (ముఖ్యంగా వాషింగ్టన్ పోస్ట్ యజమాని జెఫ్ బెజోస్)ను ట్రంప్ బెదిరించాడు. మీడియా సంస్థలను కొనుగోలు చేసేందుకు కోటీశ్వరులు అయిన తన స్నేహితులను ప్రోత్సహిస్తున్నాడు. సీబీఎస్ ఇలానే చేతులు మారింది. జగద్విఖ్యాత అమెరికా విశ్వవిద్యాలయాలపై ట్రంప్ ఐదో దాడి జరుగుతోంది. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి వ్యతిరేకంగా విద్యార్థులు, అధ్యాపకులు ఉద్యమించడం పట్ల ట్రంప్ అగ్రహోదగ్రుడు అయ్యాడు. పలు విశ్వవిద్యాలయాలకు ఫెడరల్ నిధులు నిలిపివేశాడు. అన్ని విశ్వవిద్యాలయాలు తన రాజకీయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ట్రంప్ హుకుం జారీచేశాడు. అంతర్జాతీయంగా తమకు ఎనలేని పేరు ప్రతిష్ఠలు సమకూర్చిన విద్వత్ సంప్రదాయాలు, విలువలకు తిలోదకాలు ఇవ్వక తప్పని విపత్కర పరిస్థితిని అమెరికన్ విశ్వవిద్యాలయాలకు ట్రంప్ కల్పించాడు. అత్యంత విశ్వసనీయమైన మిత్రదేశాల పట్ల దుర హంకారపూరితంగా వ్యవహరించడం ట్రంప్ దురాగతాలలో ఆరవది. పొరుగున ఉన్న కెనడాతో అమెరికాకు మొదటి నుంచీ ప్రశస్త, ఆత్మీయ సంబంధాలు ఉన్నాయి. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చీ రాక ముందే ఆ మిత్రరాజ్యంతో వాణిజ్య సమరానికి తలపడ్డాడు. బలవంతంగా కలుపుకునే ప్రయత్నాలకూ నాంది పలికాడు. కెనడా ప్రధానమంత్రిని అమెరికా 51వ రాష్ట్ర గవర్నర్‌గా పరిగణిస్తున్నట్టు ప్రకటించాడు. ట్రంప్ ఇప్పుడు కెనడాను పరిహసించే, చిన్నబుచ్చే వైఖరులకు తాత్కాలికంగా స్వస్తి చెప్పాడు. అయితే నాటో సభ్య దేశాల పట్ల దౌత్య మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించడాన్ని ట్రంప్ కొనసాగిస్తున్నాడు. యూరోపియన్ దేశాల విధానాల పట్ల ట్రంప్ వ్యతిరేకత ఆ దేశాల నాయకుల పట్ల ఆయన వ్యక్తిగత ద్వేషంగా పరిణమించింది. పలువురు యూరోపియన్ నాయకులను ముఖ్యంగా బ్రిటన్, స్పెయిన్ ప్రధానమంత్రులను బహిరంగంగా చులకన చేసేందుకు కూడా ట్రంప్ వెనుకాడడం లేదు. అమెరికా అధ్యక్ష పదవి ప్రజాస్వామ్య విలువలు, సంప్రదాయాలను ఉద్దేశపూర్వకంగా బలహీనపరచడం కూడా ట్రంప్ దురాగతాలలో ఒకటిగా పేర్కొని తీరాలి. తన సోషల్ మీడియా పోస్టుల్లో ఉపయోగిస్తున్న సంస్కార రహిత భాష, చేస్తున్న దుర్భాషలు.. తన కుటుంబ సభ్యులు, స్నేహితులకు ఆర్థిక లబ్ధిని సమకూర్చేందుకు అధ్యక్ష పదవీ అధికారాలను దుర్వినియోగం చేయడంలో అది స్పష్టంగా కనిపిస్తోంది. మొరటుతనం, అవినీతిలో ట్రంప్ తన పూర్వ అధ్యక్షుల నందరినీ మించిపోయాడు. మరింత స్పష్టంగా చెప్పాలంటే అమెరికా అధ్యక్ష పదవి ప్రతిష్ఠను బాగా దెబ్బతీశాడు. రెండో రాకడ అనంతరం ట్రంప్ తన సొంత దేశానికి వ్యతిరేకంగా పాల్పడిన దాడులు, దురాగతాలకు ఇవన్నీ దృష్టాంతాలు. తాను ఎంతగానో ప్రేమించే దేశానికి, మళ్లీ ప్రపంచ గొప్ప శక్తిగా నిలబెడతానని వాగ్దానం చేసిన దేశానికి ట్రంప్ మూలంగా వాటిల్లిన నష్టాన్ని అవి సూచనప్రాయంగా వెల్లడిస్తాయి. మొత్తం మీద అమెరికాను ట్రంప్ బలహీనపరిచాడు. ఎన్నడూ లేని విధంగా అమెరికాను తక్కువ గౌరవాస్పద దేశంగా దిగజార్చాడు. మొదటిసారి అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ట్రంప్ తరచూ మొండిగా, విడ్డూరంగా వ్యవహరించేవాడు. రెండోసారి అధ్యక్షుడు అయిన తరువాత అతడి చర్యలు ప్రమాదకరమైనవిగాను, దురాశాప్రేరితంగానూ ఉంటున్నాయని కచ్చితంగా చెప్పవచ్చు. ప్రథమ, ద్వితీయ అధ్యక్ష పదవీ కాలాల మధ్య విరామంలో ట్రంప్, అతడి సలహాదారులు ఇతర నిరంకుశ పాలకుల తీరుతెన్నులను నిశితంగా అధ్యయనం చేసి, ఇప్పుడు వాటిని అమలుపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని నేను విశ్వసిస్తున్నాను. హంగరీలో ఓర్బాన్, తుర్కియేలో ఎర్డోగన్, ఇజ్రాయెల్‌లో నెతన్యాహు... సరే, మన నరేంద్ర మోదీ తదితరులు ట్రంప్ మొదటిసారి అధికారంలోకి రాక మునుపే పత్రికా స్వేచ్ఛను హరించివేసేందుకు, న్యాయవ్యవస్థను ప్రత్యర్థులపైకి ఉసిగొల్పేందుకు, సాయుధ బలగాలను రాజకీయీకరణ చేసేందుకు, విశ్వవిద్యాలయాలను వశం చేసుకునేందుకు చాలా పట్టుదలగా కృషి చేశారు. ఈ వ్యక్తులందరూ తమ దేశాల ప్రజాస్వామిక శక్తిసామర్థ్యాలను బలహీనపరిచారు. ప్రపంచం దృష్టిలో తమ మాతృదేశాల ప్రతిష్ఠను ఎంతగానో మసకబరిచారు. ట్రంప్‌పై చరిత్ర తీర్పు ఏ విధంగా ఉండవచ్చు? మరే యితర సమకాలీన నాయకుడి కంటే అతడి చర్యలు అమెరికాకు, విశాల ప్రపంచానికి అపరిమిత నష్టాన్ని చేకూర్చాయని, బహుశా, ఘంటాపథంగా చెప్పవచ్చు. ఆర్థికంగా, సైనికంగా, శాస్త్ర సాంకేతికతలలో ప్రపంచ అగ్రగామిగా, ఈ ధరిత్రిపై అత్యంత ప్రభావవంతమైన దేశంగా ఉన్న అమెరికా ట్రంప్ మూలంగా ఇంకా ఎంతో కోల్పోవడం ఖాయం.

# శ్రీవాణి నిధులతో 5000 ఆలయాలు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." శ్రీవాణి నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలు నిర్మించాలని గతంలోనే నిర్ణయించాం. ఈ ఆలయాల నిర్మాణ బాధ్యత జిల్లా యంత్రాంగానికి అప్పగించాలని ఆలోచన చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గంలో 25–30 వరకూ ఆలయాలను నిర్మించే అవకాశం ఉంటుంది. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని ఆలయాల నిర్మాణాన్ని చేపట్టాలి. వారి నుంచి ప్రతిపాదనలు తీసుకుని నిర్మాణం చేపట్టండి. ఆలయాల నిర్మాణానికి సంబంధించి మూడు రకాల డిజైన్లతో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మించాలి. వీటి నిర్మాణానికి సంబంధించి త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ప్రతీ దేవాలయానికీ ప్రహరీ నిర్మాణం చేపట్టాలి. "అని సీఎం స్పష్టం చేశారు.

**పవిత్రతతో పాటు పారిశుద్ధ్యమూ ముఖ్యం** "రాష్ట్రంలోని 22 ప్రముఖ దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు రూపొందించాలి. ఇప్పటి వరకు సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, పెనుగంచిప్రోలు, శ్రీకాళహస్తి, కాణిపాకం దేవాలయాలకు మాస్టర్ ప్లాన్లు సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన దేవాలయాలకు కూడా మాస్టర్ ప్లాన్‌లను త్వరితగతిన రూపొందించాలి. ఈ మాస్టర్ ప్లాన్ ల ద్వారా భక్తులకు మెరుగైన సదుపాయాలు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, నివాస సౌకర్యాలు, పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలి. దేవాలయాల్లో పవిత్రతో పాటు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యమివ్వాలి. దేవుణ్ణి దర్శించుకోవడానికి వచ్చే భక్తులు భక్తి భావంతో దర్శనం చేసుకునే వాతావరణం ఉండేలా చేయడంతో పాటు.. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే భక్తులు సంతృప్తితో తిరిగి వెళ్తారు. గతంతో పోల్చుకుంటే రాష్ట్రంలోని దేవాలయాలకు భక్తుల సందర్శన పెద్ద ఎత్తున పెరుగుతోంది. ప్రధాన దేవాలయాల్లో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. 2025–26 సంవత్సరంలో శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయాల్లో 1.20 కోట్లకు పైగా భక్తులు దర్శించుకున్నారు. శ్రీకాళహస్తిలో 83.88 లక్షలు, సింహాచలంలో 65.48 లక్షలు, అన్నవరంలో 57.87 లక్షలు, ద్వారకా తిరుమలను 55.15 లక్షల మంది భక్తులు సందర్శించారు. దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖపైనే ఉంది. భక్తులకు తాగు నీటి సౌకర్యం మొదలుకుని అన్నదానం వరకు అన్ని రకాల సేవలను అందించాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**తిరుమల తరహాలో అన్న ప్రసాద వితరణ చేపట్టాలి** "రాష్ట్రంలోని 111 దేవాలయాల్లో అన్న ప్రసాదాన్ని అందిస్తుంటే... 65 దేవాలయాల్లో నిత్యాన్నదానం అందిస్తున్నాం. తిరుమల తరహాలోనే ఇతర దేవాలయాల్లోనూ అన్న ప్రసాదం అందించాలి. ప్రస్తుతం రాష్ట్రంలోని దేవాలయాల్లో రోజుకు సుమారు 80 వేల మంది భక్తులకు అన్న ప్రసాదం అందుతోంది. దీని కోసం ఏడాదికి రూ. 157.85 కోట్లు వ్యయం అవుతోంది. ఆయా దేవాలయాల్లో పాకశాలల్లో పని చేసే వారికి శిక్షణ ఇప్పించాలి. దేవాలయాల అభివృద్ధికి కామన్ గుడ్ ఫండ్ ద్వారా జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. నిర్దిష్టమైన గడువులోగా సీజీఎఫ్ నిధులతో చేపట్టే దేవాలయాల నిర్మాణాలను పూర్తి చేయాలి. అన్ని ప్రధాన ఆలయాల్లో వాట్సాప్ ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. అన్ని రకాల సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలి. అన్ని ఆలయాలకూ ప్రత్యేక వెబ్‌సైట్లు రూపొందించాలి. సమగ్ర వివరాలతో డ్యాష్‌బోర్డ్ కూడా అందుబాటులోకి తీసుకురావాలి. ఆగమ సలహా మండలి, ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఛైర్మన్, స్టాండింగ్ కౌన్సిల్ నియామకాన్ని త్వరితగతిన చేపట్టండి. ఇంకా పెండింగులో ఉన్న దేవాలయాల పాలక మండళ్లను వెంటనే నియమించాలి."అని సీఎం సూచించారు.

**దేవాలయాల సమీప ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి** "ఆధ్యాత్మిక టూరిజం ప్రమోట్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అన్ని దేవాలయాల వద్ద వసతి సౌకర్యాలు మెరుగవ్వాలి. ప్రముఖ దేవాలయాలు ఉన్న ప్రాంతాలన్నీ అభివృద్ధి జరిగేలా చూడాలి. దీని కోసం టెంపుల్ టౌన్ డెవలప్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేయాలి. భక్తుల రద్దీ నియంత్రణ విషయంలో టీటీడీ అనుసరిస్తున్న విధానాన్ని అధ్యయనం చేయండి. కేవలం భద్రత ఆధారంగా కాకుండా సంప్రదాయం ప్రకారం దేవాలయాల్లో నిబంధనలు ఉండాలి. దేవాదాయ భూముల రక్షణకు బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగించాలి. దేవాదాయ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి. ఈవోలు బదిలీపై వెళ్లే సమయంలో కొత్తగా వచ్చే అధికారులకు ముఖ్యమైన వివరాలను అందించి వెళ్లాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీకి మరో భారీ పెట్టుబడి..

ఏపీకి మరో భారీ పెట్టుబడి వచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.8,175 కోట్ల వ్యయంతో లిథియం అయాన్ బ్యాటరీల తయారీ పరిశ్రమ ఏర్పాటు కానుంది. ప్రముఖ సంస్థ వారీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఫ్యాక్టరీని నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ పరిశ్రమ కోసం ఏపీ ప్రభుత్వం 300 ఎకరాల భూమిని కేటాయించింది. మొత్తం 16 గిగావాట్ అవర్ సామర్థ్యంతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలో సెల్, ప్యాక్, స్టోరేజ్‌కు అవసరమైన బ్యాటరీలను తయారు చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3,000 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. మొదటి దశ పనులను 2027 జులై నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ భారీ పరిశ్రమ రాబోతోంది. ఇటీవల కాలంలో విశాఖకు ఐటీ, అనకాపల్లికి పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు వస్తున్నాయి. ఇక ఈ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్న వారీ సంస్థకు గుజరాత్, అమెరికాలోని టెక్సాస్‌లో సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్లు ఉన్నాయి. సుమారు 30 దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తూ అంతర్జాతీయంగా మంచి గుర్తింపు పొందింది. భవిష్యత్తులో ఈ ప్లాంట్‌ను మరింత విస్తరించాలని వారీ సంస్థ ప్రణాళికలు రచిస్తోంది. అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (ఏసీసీ) లిథియం అయాన్ సెల్స్, బ్యాటరీ ప్యాక్‌ల తయారీ సామర్థ్యాన్ని 20 గిగావాట్ అవర్ వరకు పెంచాలని భావిస్తోంది. విద్యుత్ నిల్వకు కీలకమైన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) తయారీపై దృష్టి సారించనుంది. దేశంలోనే ఇటువంటి ప్రాజెక్టులు పరిమితంగా ఉన్న నేపథ్యంలో అనకాపల్లి జిల్లా పారిశ్రామిక చిత్రపటంలో ఈ ఫ్యాక్టరీ కీలకపాత్ర పోషించనుంది.

# ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య కాల్పుల విరమణ..

ఈ అంగీకారం కుదిరిందని ఆయన వివరించారు. ఇరాన్ మద్దతున్న హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం చేయడంతో లెబనాన్‌లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఈ కాల్పుల విరమణతో ఇజ్రాయెల్ తన దాడులను నిలిపివేయనుంది. లెబనాన్ నుంచి హెజ్బొల్లా కూడా దాడులు జరపకుండా సంయమనం పాటిస్తేనే ఈ ఒప్పందం నిలబడుతుంది. ఈ ఒప్పందానికి ముందు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, లెబనాన్ రాయబారులు వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు. 1980ల తర్వాత ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష చర్చలు జరగడం ఇదే తొలిసారి. లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటివరకు 2,000 మందికి పైగా మరణించగా, పది లక్షల మందికి పైగా నిరాశ్రయులయ్యారు. కాగా, దక్షిణ లెబనాన్‌లో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళంలో 642 మంది భారత సైనికులు కూడా సేవలందిస్తున్నారు. ఈ కాల్పుల విరమణను ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ స్వాగతించారు. ఇరు దేశాల మధ్య శాశ్వత శాంతి కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఏపీలో పలువురు మున్సిపల్ కమిషనర్లకు స్థానచలనం

కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా బదిలీ చేశారు. గుంటూరు అదనపు కమిషనర్‌గా ఉన్న సిహెచ్. ఓబులేసును కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించారు. ప్రస్తుత కర్నూలు కమిషనర్ విశ్వనాథ్‌ను బదిలీ చేసి, తదుపరి పోస్టింగ్ కోసం మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్‌కు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా, ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న జె. రామారావును తెనాలి అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. పులివెందుల మున్సిపాలిటీకి ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా ఉన్న సి. ముని కుమార్‌ను అక్కడే రెగ్యులర్ కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చాలాకాలంగా పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న కొందరు అధికారులకు ఈ బదిలీల్లో స్థానం కల్పించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ ఈ ఉత్తర్వులను జారీ చేశారు.

# జలధార - జలహారతి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం కీలకం: కలెక్టర్





**ఎద్దుపెంట వాటర్‌షెడ్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**'రిడ్జ్ టు వ్యాలీ' విధానంతో నీటి సంరక్షణకు ప్రాధాన్యం**

**భూగర్భ జలాల పెంపుకు విస్తృత చర్యలు**

**హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి లక్ష్యం**

**7 గ్రామాలకు ఉపయోగపడే నీటి నిల్వ ప్రాజెక్ట్‌కు ఆమోదం**

**డోన్/నంద్యాల, ఏప్రిల్ 16(నంది పత్రిక):-** జిల్లాలో అమలవుతున్న 'జలధార - జల హారతి' కార్యక్రమంలో ప్రజలు విస్తృతంగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. గురువారం డోన్ మండలం ఉంగరానిగుండ్ల గ్రామంలోని ఎద్దుపెంట వాటర్‌షెడ్ ప్రాజెక్టును ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్ఈ శివశంకర్ రెడ్డి, భూగర్భ జల అధికారి రఘురాం, డ్వామా పీడీ సూర్యనారాయణ, డోన్ ఆర్డీఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన '100 రోజుల జలధార' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో రాళ్లకు తక్కువ రంధ్రాలు ఉండటంతో వర్షపు నీరు భూమిలోకి చొరబడకుండా పారిపోవడం వల్ల నీటి కొరత ఏర్పడుతోందని వివరించారు. 'రిడ్జ్ టు వ్యాలీ' విధానంలో నీటి సంరక్షణ పనులు చేపడుతున్నట్లు పేర్కొంటూ, వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భంలోకి ఇంకించే చర్యలు కొనసాగు తున్నాయని తెలిపారు. ఇప్పటికే పర్కొలేషన్ ట్యాంకులు, డగ్ అవుట్ పాండ్లు, రాక్ ఫిల్ డ్యామ్‌లు, చెక్ డ్యామ్‌లు నిర్మించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచినట్లు చెప్పారు. ఎద్దుపెంట రిజర్వ్ ఫారెస్ట్ నుండి వచ్చే సహజ వాగులను శుభ్రపరిచి నీటి ప్రవాహాన్ని మెరుగుపరచాలని ఉపాధి హామీ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఫారెస్ట్-రెవెన్యూ సరిహద్దులో కొత్త పర్కొలేషన్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు కొత్త పనులకు 7-10 రోజుల్లో అనుమతులు మంజూరు చేసి వేగంగా పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా భౌగోళిక పరిస్థితులను వివరిస్తూ, అడవులు, సాగునీటి ప్రాంతాలు, ఖనిజ వనరులు ఉన్న ప్రాంతాలుగా విభజన ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, రైతులు అందుబాటులో ఉన్న పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యానవన పంటలను ప్రోత్సహించేందుకు మట్టి పరీక్షలు నిర్వహించి, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, ప్యాక్ హౌస్‌లు, కమ్యూనిటీ ఫామ్ పాండ్లు వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే రెండు నుండి మూడు సంవత్సరాల్లో ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎర్ర నేలలకు అనుకూలంగా కందులు వంటి పంటలను ఉద్యానవన పంటలతో కలిపి సాగు చేస్తే రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని సూచించారు. ఏడు గ్రామాలకు ఉపయోగపడే నీటి నిల్వ ప్రాజెక్టుకు ఆమోదం తెలుపుతూ, 'బొబ్బరాల కుంట'పై మరో ట్యాంక్ నిర్మాణాన్ని ఉపాధి హామీ పథకం కింద పరిశీలించనున్నట్లు తెలిపారు. ఐదో తరగతి వరకు ఉన్న పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10 రోజుల్లో అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# మంత్రి ఆనంకు మేకపాటి విక్రమ్ రెడ్డి ఓపెన్ ఛాలెంజ్...



**మర్రిపాడు ఏప్రిల్ 16నంది పత్రిక** : నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలో రాజకీయ పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. కూటమి ప్రభుత్వ పార్టీ నాయకుల ప్రోత్సాహంతో నమోదైన అక్రమ కేసు నుంచి బయటకు వచ్చిన వైయస్సార్సీపీ మండల యువత అధ్యక్షుడు చంద్ర నారాయణస్వామి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు గంగినేని విజయ్ కుమార్‌లను ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు.అలాగే, మర్రిపాడు మండలం ఉమ్మాయిపల్లి గ్రామంలో ఇటీవల అవయవదానం చేసిన పుచ్చగట్ల సుధాకర్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మేకపాటి విక్రమ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. జువ్వలదిన్నెలో నిన్న నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభ విజయవంతమైందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో "రెడ్ బుక్ రాజ్యాంగం" నడుస్తోందని, సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ అరెస్టులు చేయడం తగదని విమర్శించారు.ప్రస్తుత మంత్రి అభివృద్ధి విషయంలో విఫలమయ్యారని, ఇసుక అక్రమ లేఅవుట్ల ద్వారా ప్రయోజనాలు పొందుతున్నారని ఆరోపించారు. ఆత్మకూరులో ఇప్పుడే ఎన్నికలు నిర్వహిస్తే వైఎస్సార్సీపీ విజయం సాధిస్తుందని, దీనిపై ఓపెన్ ఛాలెంజ్ ఇస్తున్నానని తెలిపారు.ఇంకా, కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినా సోమశిల ఆప్రాన్ పనులు ప్రారంభించలేకపోయిందని విమర్శించారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో మాఫియా వ్యవస్థను మంత్రి ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు చేసే స్థాయి ప్రస్తుత మంత్రికి లేదని మేకపాటి విక్రమ్ రెడ్డి ఘాటుగా స్పందించారు.

# 5 వ సచివాలయం ను తనిఖీ చేసిన కమిషనర్.



**బేతంచెర్ల ఏప్రిల్ 16 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అదేశాల మేరకు 16.04.2025 గురువారం నాడు బేతంచెర్ల- సచివాలయం 5 ను బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో ఉన్నటువంటి ఉద్యోగులకు పలు సూచనలు జారీ చేశారు. ఇందులో భాగంగా పబ్లిక్ కు గవర్నమెంట్ నుండి వచ్చే సేవలను అంద జేయాలని, అటెండన్స్, ప్రభుత్వం నుండి వచ్చే సర్వేలు, వాట్సాప్ గవర్నెన్స్ గురించి మరియు రికార్డ్స్ మెయింటైన్ చేయాలని సూచించారు. సచివాలయ ఆఫీస్ వదిలి బయటికి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా వారి ప్రణాళికలను రిజిస్టర్ లో నమోదు చేయాలని మరియి సచివాలయం ను పరిశుభ్రంగా ఉంచుకోవలని తెలియ జేశారు.

# కుమ్మరి / శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నంద్యాలలో ఘనంగా చలివేంద్రం ప్రారంభం





**ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్**

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 16 ( నంది పత్రిక )** ఎండల తీవ్రత దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ కుమ్మరి /శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ చేస్తున్న కృషి అభినందనీయమని టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు . గురువారం నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ భగత్ సింగ్ గ్రంథాలయం దగ్గర సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వారు సామాజిక బాధ్యతతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం భానుడి భగభగలకు జనం అల్లాడిపోతున్నారని . ఇలాంటి క్లిష్ట సమయంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి ముందుకు రావడం కుమ్మరి శాలివాహన సంఘం యొక్క సేవాకు నిదర్శనం అన్నారు. కుమ్మరి శాలివాహన కుల బాంధవులందరూ ఏకతాటిపైకి వచ్చి, సమాజ హితం కోరి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొనాలని, నిరుపేదలకు మరియు అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన నాయకత్వ లక్షణమని తెలిపారు . శాలివాహన సొసైటీ భవిష్యత్తులో చేపట్టే ప్రజా ఉపయోగకరమైన పనులకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య , నంద్యాల జిల్లా అధ్యక్షుడు మద్దయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన డైరెక్టర్ సుధాకర్,నంద్యాల సిఎంఎస్ విద్యాసంస్థల అధినేత మునిశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువ బలరాముడు, గౌరవ అధ్యక్షులు బండల రాముడు, నంద్యాల పట్టణ అధ్యక్షుడు గురునాథ్, భగత్ సింగ్ గ్రంధాలయ ట్రస్ట్ చైర్మన్ శంకరయ్య మరియు సంఘం సభ్యులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 20 న సీఎం చంద్రబాబు జన్మదిన సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సహకరిస్తామన్న మంత్రి ఫరూక్**




**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 16 ( నంది పత్రిక )..** ఈ నెల 20వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేయబోయే రక్తదాన శిబిరంలో రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల వారికి అవకాశం కల్పించాలని కోరుతూ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష విజ్ఞప్తి చేసారు. సేవా కార్యక్రమాల్లో ముందుండే తెలుగుదేశం పార్టీ, టిడిపి అధినేత, జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా తప్పక రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని మంత్రి ఫరూక్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. టిడిపి వార్డు ఇంచార్జీల ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి రక్తదాన కార్యక్రమంలో పాలు పంచుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు. టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ డిఎఫ్ఓ అబ్దుల్ సమీ పాల్గొన్నారు.




# పేదల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం: డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



**నందిపత్రిక-డోన్** పట్టణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధి, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం డోన్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న క్లబ్ హౌస్‌లో మెప్మా ఆర్పీలు, సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సమావేశం నంద్యాల జిల్లా పీడీ వెంకట దాస్ డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రగతి నివేదికలు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి ప్రభుత్వ పథకం దాని లక్ష్యానికి అనుగుణంగా అమలు కావాలని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రయోజనం చేకూరాలని ఎమ్మెల్యే సూచించారు. మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. పట్టణ పేదల జీవనోపాధి మెరుగుపరచడంలో మెప్మా సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో వారు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ప్రశంసించారు.అర్హులైన సంఘాలకు సకాలంలో బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలు అందజేయాలని, అలాగే యువతకు, మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఇచ్చి ఉపాధి మార్గాలు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్,ఫణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల ప్రభంజనం

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 16 ( నంది పత్రిక )** రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల ప్రభంజనం సాధించింది. జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా బి ధరణి మరియు కే సాయి ధరణి 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించారు. జి పూజిత, టి నవనీత్ కుమార్, ఎస్ అలీషా, పాల్ చక్రధర్ 465 మార్కులు సాధించారు. ఎస్ వెంకట పవన్ జి నాగేశ్వర్ కె విష్ణువర్ధన్ పి సునందన 464 మార్కులు సాధించారు. మొత్తం మీద 31 మంది విద్యార్థులు 460 పై మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో ఎస్ ఫౌజియ సయ్యద్ సన 455 మార్కులకు గాను 451 మార్కులు సాధించారు. కే వెంకట బిందుప్రియ 449 మార్కులు అలాగే ఎం రిజ్వానా, ఎన్ బాల మౌనిక, పి అర్షియా 448 మార్కులు సాధించారు.మొత్తం మీద 14 మంది విద్యార్థులు 445 మార్కులు పైగా సాధించారు.జూనియర్ ఎం ఇ సి విభాగంలో 500 మార్కులకు గాను పవిత్ర అవెంజలిన్ 495 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా నిలిచారు. మరియు లిఖిత 494 కావ్య కుసుమ 492 సంకీర్తన, చరణ్ 491 మార్కులు సాధించారు.మొత్తం మీద ఐదు మంది విద్యార్థులు 490 పైగా మార్కులు సాధించారు జూనియర్ సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను అత్యధికంగా మయేషా తబసుమ్, కుముదిత 493 మార్కులు సాధించి స్టేట్ టాపర్లు గా నిలిచారు. వివేక్ 486 మార్కులు సాధించారు. మొత్తం మీద నలుగురు విద్యార్థులు 480 మార్కులు పైగా సాధించారు. సీనియర్స్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను బి పూజిత , ధరణి లక్ష్మి 989 మార్కులు, డి భాను 987, జి తన్మయి రెడ్డి 986, ఎస్.అస్వక్ 985, ఎస్ అబ్దుల్ వహీద్, వి వెంకట నాగ తేజ,సి మధుసాహితి 982 మార్కులు సాధించారు. మొత్తం మీద ఎంపీసీ విభాగంలో 980 మార్కులు పైగా పదిమంది విద్యార్థులు సాధించారు. సీనియర్ బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎస్ రమ్నియా 985, బి మౌనిక 982, కే సురేష్ 979, ఎస్ ఆయేషా 978, ధనుష్క 976 మార్కులు సాధించారు. మొత్తం మీద 970 కి పైగా మార్కులు 8 మంది విద్యార్థులు సాధించారు. సీనియర్ ఎంఈసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఆర్ పి ఉత్తేజ్ 965, ఎస్ రోషిని 954 మార్కులు సాధించారు. సీనియర్ సిఈసి విభాగంలో 1000 మార్కులకు గాను గాయత్రి 950 మార్కులు సాధించారు. ఈ విధంగా అత్యధిక మార్కులకై



కృషి చేసిన విద్యార్థులను, కళాశాల అధ్యాపకులను, నాన్ టీచింగ్ సిబ్బందిని కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ వాసుదేవరెడ్డి అభినందించారు.మా కళాశాల పై నమ్మకంతో విద్యార్థులను చూపించిన తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా అందరూ మంచి మార్కులతో విజయం సాధించారని అన్నారు.ప్రతియేటా మమ్మల్ని ఆదరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.నంద్యాల పట్టణ ప్రజల సహకారంతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధిస్తూ ఉండడంతో మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు.మా కళాశాలకు సేకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో వెలాసిటీ విద్యార్థుల హవా !







**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 16 ( నంది పత్రిక )** కళాశాల ఆరంభం నుండి అదే సంచలనం అద్వితీయ ఫలితాల ప్రభంజనం !నంద్యాల పట్టణంలో స్థానిక పద్మావతి నగర్ లోని వెలాసిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సంచలన మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ కే శ్రీనివాసరావు తెలియజేశారు. గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో కరెస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల ఆరంభం నుండి విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధిస్తూ ప్రతిష్టాత్మకమైన ఐఐటి కళాశాలలో సీట్లు , అలాగే బోర్డ్ ఎగ్జామ్స్ లో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. 2026 జనవరిలో నిర్వహించిన జీజుజు మెయిన్స్ ఫలితాల్లో కళాశాల విద్యార్థిని వీ.మనీషా 99.23 పర్సంటైల్ సాధించి టాపర్ గా నిలిచారని, అలాగే ఖ తనీష్ 96.54 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో వెలాసిటి ఖ్యాతిని నిలిపారు. ప్రిన్సిపల్ & అకడమిక్ హెడ్ మాధవీ లత మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ విభాగంలో ఖ.తేజశ్రీ – 464 మార్కులు , దీ. శ్రావణి 463 మార్కులు,ా. భార్గవి 463 మార్కులు, ా. రియాజుద్దీన్ 463 మార్కులు, ఙ. చాంద్ భాషా 460 మార్కులు, జీ. భవిత 460 మార్కులు,ా. జ్యోతిక 460 మార్కులు తో పాటు ప్రతి నలుగురిలో ఒకరు 400 పైగా మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో వీ. ప్రియదర్శిని 442 మార్కుల తో పాటు అత్యధికంగా 75 మంది జూనియర్ విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.సీనియర్ ఎంపీసీ విభాగంలో దీ.సంజన 986 మార్కులు , చీ. యశస్వి 982 మార్కులు, ఖ. రోహిత్ కుమార్ 981 మార్కులు, వీ. గౌరి 980 మార్కులతో పాటు ప్రతి ముగ్గురిలో ఒకరు 900 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు.అలాగే సీనియర్ బైపీసీ విభాగంలో ా.సమర ఫాతిమా 979 మార్కులు, ా. సమీరా సమ్రీన్ 978 మార్కులు, ా. రేష్మ 978 మార్కులు తో పాటు 73 మంది సీనియర్ విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించి కళాశాల ప్రతిభను రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేశారని తెలియజేశారు. అనంతరం .. పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు . ఈ అభినందన సభలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫాతిమా హైస్కూల్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్




**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 16 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని స్థానిక సంజీవనగర్ గేటు నుంచి బస్టాండ్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రాన్ని గురువారం టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఫాతిమా హైస్కూల్ 1990-91 ఎస్.ఎస్.సి బ్యాచ్ మిత్రుల ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న ఈ సమయంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు . చదువుకున్న పాఠశాల మిత్రులందరూ ఒకటై ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు . స్వచ్ఛమైన చల్లని మజ్జిగ, తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా హైస్కూల్ 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కొమ్ము శ్రీహరి, జిల్లెల్ల శ్రీరాములు, బాలు మరియు స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంపై అనుచిత పోస్టు కేసు...
## వైసీపీ నేత పూడి శ్రీహరికి బెయిల్

ముఖ్యమంత్రి చంద్రబాబుపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్ట్ పెట్టారన్న ఆరోపణలతో అరెస్టయిన వైసీపీ ప్రధాన కార్యదర్శి (మీడియా విభాగం) పూడి శ్రీహరికి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు కుప్పం కోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. బుధవారం ఉదయం విజయవాడలోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు, అనంతరం కుప్పంకు తరలించిన విషయం తెలిసిందే. బెయిల్ లభించిన అనంతరం శ్రీహరి మీడియాతో మాట్లాడారు. వివాదాస్పదమైన కంటెంట్‌ను తాను సృష్టించలేదని, పోస్ట్ చేయలేదని, ఫార్వార్డ్ కూడా చేయలేదని స్పష్టం చేశారు. 25 ఏళ్లుగా సీనియర్ జర్నలిస్టుగా చట్టానికి లోబడే పనిచేశానని, తనపై గతంలో ఎలాంటి కేసులు లేవని తెలిపారు.

# కర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి

**అమరావతి, నంది పత్రిక బ్యూరో.....**కర్నూలు జిల్లా చిలకలడోన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బొలెరో-లారీ ఢీకొన్న ప్రమాదంలో 8 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై సీఎం ఆరా తీశారు. కర్ణాటకకు చెందిన భక్తుల వాహనం మంత్రాలయం దర్శనానికి వస్తుండగా తెల్లవారుజామున 3.30 గంటలకు ప్రమాదం జరిగిందని, ఘటనా స్థలంలోనే 8 మంది మృతి చెందారని వివరించారు. గాయపడిన 10 మందికి ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని, తీవ్రంగా గాయపడిన వారిని కర్నూలు జీజీహెచ్‌కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు వివరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ప్రజల సౌకర్యార్థమే రోడ్డు నిర్మాణం
## ఓ నాయకుడిపై నింద వేయడం తగదు



**మంత్రాలయం, మనం న్యూస్ :**మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో ప్రజల సౌకర్యార్థమే సిసిరోడ్డు వేయడం జరిగిందని బసాపురం గ్రామ ప్రజలైన తుంబలం నరసింహులు, తిక్కయ్య, చిన్నారెడ్డి, రాజు, సామేలయ్య,సౌలురాజు, మల్లేశప్ప, షద్రక్, ప్రసాద్ లు అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ పురాతన కాలంనుండి కోసిగి మండలం చిన్న భూంపల్లి, పెద్దభూంపల్లి, బసాపురం, రాంపురం తదితర నాలుగు గ్రామాల ప్రజలు ఈ రోడ్డు ద్వారానే రాకపోకలు సాగిస్తున్నట్లు తెలిపారు.ఇన్ని గ్రామాల ప్రజల రవాణా సౌకర్యం నిమిత్తం ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మిస్తే గ్రామానికి చెందిన ఓ నాయకుడి ఇంటికి ఈ రోడ్డు వేశారు అనడం సమంజసం కాదన్నారు. టి. నారాయణపురం, ఖగ్గల్లు, రాంపురం తదితర గ్రామాలతో పాటు 52-బసాపురం గ్రామానికి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. జనవరి 6,2026 న పంచాయతీ తీర్మానం మేరకు సుమారు రూ. 22 లక్షలతో ఈ సిసిరోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. ఇందులో వ్యక్తిగత ప్రయోజనం లేదన్నారు. ఓ నాయకుడి పై నింద వేసేటప్పుడు ఆలోచన చేయాలని కోరారు

# రాజశేఖర్ మాతృమూర్తికి నివాళులర్పించిన కోట్ల రాఘవేంద్ర రెడ్డి



**నందిపత్రిక -ప్యాపిలి** ప్యాపిలి మండలం నల్లమేకలపల్లె గ్రామానికి చెందిన రాజశేఖర్ మాతృమూర్తి సుబ్బమ్మ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తనయుడు, యువనేత కోట్ల రాఘవేంద్ర రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. నల్లమేకలపల్లెకు చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుబ్బమ్మ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. రాజశేఖర్ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి,ఖాజా పీర్, కొంగనపల్లె మధు, సత్యం, నాగేశ్వరరావు, రాంపురం నాగేశ్వరరావు,ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శతశాతం పక్కాగా స్వీయ గణన నమోదు కావాలి....
## మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్



**మద్రిపాడు ఏప్రిల్ 16నంది పత్రిక :** జనగణన-2027లో భాగంగా 16వ తేదీ గురువారం నుంచి 30వ తేదీ వరకు పక్కాగా స్వీయ గణన జరగాలని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్ ఆదేశించారు. దేశంలో తొలిసారిగా డిజిటల్ మోడల్‌లోఇదిజరుగుతున్నదని, శతశాతం నమోదు కావాలని సూచించారు. వచ్చేనెలలో మండల వ్యాప్తంగా గృహ గణన జరగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘ స్వీయ గణనలో భాగంగా )పోర్టల్ ద్వారా తమ మొబైల్ నంబర్‌తో లాగిన్ అయ్యి, గృహాన్ని జియో-ట్యాగ్ చేసి వివరాలు నమోదు చేయవచ్చు. నమోదు పూర్తయిన తర్వాత ఒక ప్రత్యేకమైన ూవశ్రీట జుఅబఎవతీఫ్ఆశీఅ ×ఠ (ూజు ×ఠ) జనరేట్ అవుతుంది. ఈ ఐడీని ఎన్యూమరేటర్‌కు అందజేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ సమయంలో ధృవీకరించాల్సి ఉంటుంది.దీనివల్ల కచ్చితమైన సమాచారంతో పాటు సమయం ఆదా అవుతుంది. ఇందుకు సంబంధించి శాఖాధిపతుల వారీగా చేపట్టాల్సిన షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. దీనిని సకాలంలో పూర్తి చేసి మద్రిపాడు మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.

# ఆన్‌లైన్‌లో కుటుంబ వివరాలను నమోదు చేసిన ఎమ్మెల్యే జనగణనకు ఆదర్శంగా శ్రీకారం



**వెలుగోడు, ఏప్రిల్ 16 (నంది పత్రిక):**వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో గురువారం మొదటి విడత జనగణనను ఘనంగా నిర్వహించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి స్వగ్రామమైన వేల్పనూరులో అధికారులు ప్రారంభించగా, గ్రామ ప్రజల్లో మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి స్వయంగా తన కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని, సరైన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని ఆయన పేర్కొన్నారు.జనగణన అనేది కేవలం సేకరణ మాత్రమే కాకుండా, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు పునాది అని ఎమ్మెల్యే వివరించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల రూపకల్పనకు ఈ డేటా ఎంతో ఉపయోగపడుతుంది. ప్రతి కుటుంబం తమ వివరాలను నిజాయితీగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వం తీసుకునే సంక్షేమ పథకాలు సరైన లబ్ధిదారులకు చేరుతాయని అన్నారు.అధికారులతో మాట్లాడుతూ, ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించిన సమయంలో ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా, పారదర్శకంగా మరియు వేగవంతంగా ప్రక్రియను పూర్తి చేయడం. అలాగే డిజిటల్ విధానంలో నమోదు జరుగుతున్నందున సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గ్రామ ప్రజలు కూడా సహకరిస్తూ, తమ కుటుంబ వివరాలను నమోదు చేయడానికి ముందుకు రావడం విశేషం. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.వేల్పనూరులో ప్రారంభమైన ఈ జనగణన కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నడిగడ్డలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎన్ఎండి ఫయాజ్ చొరవ
## విద్యుత్ అధికారులతో కలిసి ట్రాన్స్‌ఫార్మర్ల పరిశీలన
## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరిన ఎన్ఎండి ఫయాజ్.

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 16 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని నడిగడ్డ ఏరియాలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించి, ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చూడాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అధికారులను కోరారు. గురువారం ఆయన విద్యుత్ శాఖ అధికారులతో కలిసి నడిగడ్డ ప్రాంతంలోని పలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా విద్యుత్ వినియోగం పెరుగుతుందని, లోడ్ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం లేదా సాంకేతిక సమస్యలు తలెత్తి ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా నడిగడ్డ వంటి జనసాంద్రత కలిగిన ప్రాంతాల్లో లో-వోల్టేజీ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడటమే లక్ష్యంగా పనిచేయాలని ఫయాజ్ అధికారులకు కోరారు ఈ కార్యక్రమంలో 6 వార్డు టిడిపి ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య , 38వ వార్డు టిడిపి ఇంచార్జ్ బుగ్గ రాముడు, వాకా వరప్రసాద్ యాదవ్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి 10 సూత్రాల పురోగతి అత్యంత కీలకం

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో.....**రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా రూపొందించిన 10 సూత్రాలు జిల్లా అభివృద్ధికి అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జీరో పావర్టీ, మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, నైపుణ్యం,ఉపాధి కల్పన, ఫార్మర్ అగ్రిటెక్ , స్వచ్ఛాంధ్ర తదితర 10 సూత్రాల అమలు పురోగతి పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా 10 సూత్రాలను రూపొందించారని, ఈ 10 సూత్రాలు చాలా ముఖ్యమైనవి అన్నారు. ప్రస్తుతం చేపట్టిన నీటి భద్రత జలధార–జలహారతి కార్యక్రమంలో భాగంగా పాత నీటి వనరులన్నింటినీ పునరుద్ధరిస్తున్నాం అన్నారు. ప్రతి చుక్కను భూగర్భంలోకి పంపడమే మన లక్ష్యం అన్నారు. దీనివల్ల అగ్రికల్చర్, హార్టికల్చర్ పంటలకు నీటి భద్రత లభిస్తుందన్నారు. అంతేకాకుండా, నీటి లభ్యత పెరగడం వల్ల విద్యుత్ వినియోగం కూడా తగ్గుతుందన్నారు. ప్రజలకు ఉపాధి కల్పించి తలసరి ఆదాయాన్ని పెంచినా, అది 'జీరో పావర్టీ' కు దారితీస్తుందన్నారు. 'జీరో పావర్టీ'లో సెర్ప్ ద్వారా 'వే సైడ్ అమినిటీస్' ఏర్పాటు కు సంబంధించి ఎస్.హెచ్.జి గ్రూపులతో మాట్లాడి, ఎవరికి ఆసక్తి ఉందో కనుక్కొని ప్రతిపాదనలు పంపాలన్నారు. ఇందులో భాగంగా వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి, లోన్లు ఇప్పించి వారిని ప్రోత్సహించాలన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్ కు సంబంధించి ఫ్యామిలీ ప్లానింగ్ టార్గెట్లు చేయకపోతే అంతిమంగా పెంచాలన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ లను తగ్గించడానికి రూపొందించిన యాక్షన్ ప్రణాళిక ను తీసుకొని రావాలని కలెక్టర్ డి ఎమ్ హెచ్ ఓ కార్యాలయం వారిని ఆదేశించారు.వ్యవసాయం మరియు అగ్రిటెక్ కి సంబంధించి వర్షపాతం తక్కువగా ఉన్నందున, వాతావరణ పరిస్థితులకు తగిన పంటలను ఎంచుకోవాలనే విషయాలను రైతులకు తెలియచేయాలన్నారు. దిగుబడి పెంచడానికి మిశ్రమ పంటలు మరియు అంతర పంటలు వేసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛాంధ్ర కు సంబంధించి కేవలం అవేర్నెస్ క్యాంపులు, గ్రామ సభలే కాకుండా, గ్రామాల్లో ప్రధాన, మధ్యస్థ, చిన్న కాలువలు ఎన్ని ఉన్నాయి వాటిని తరచుగా శుభ్రం చేస్తున్నారా? లేదా? ఘన వ్యర్థాలు, ద్రవ వ్యర్థాలు ఎంత వస్తున్నాయి, వాటిని ఏ విధంగా ట్రీట్ చేస్తున్నారు అని దృష్టి పెట్టాలని కలెక్టర్ డి పి ఓ ను



ఆదేశించారు. స్వచ్ఛ రథాలు ప్రతి నెల మండలంలోని న అన్ని గ్రామాలను కవర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం కుసుమ్ కింద వ్యవసాయదారులకు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్తును అందించడానికి సోలార్ ప్లాంట్స్ ఏజెన్సీలను గుర్తించి, ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు.ప్రధాన విద్యుత్ గ్రిడ్‌పై ఆధారపడకుండా, పునరుత్పాదక శక్తి ద్వారా విద్యుత్ అందించడం ద్వారా భవిష్యత్తులో ఖర్చును ఆదా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో సిపిఓ భారతి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డి పి ఓ భాస్కర్, పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలను అరికట్టాలని జెడిఏ కి వినతి పత్రం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాధం



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** వ్యవసాయ శాఖ జెడిఏ కి వినతి పత్రం ఇచ్చిన తర్వాత జగన్నాధం మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సీజన్ మరొక రెండు నెలలు ప్రారంభం అవుతుంది. రైతులకు 90 శాతం సబ్సిడీపై రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు ఇవ్వాలని ప్రతి సంవత్సరం నాణ్యతలేని విత్తనాలు కాలం చెల్లిన విత్తనాలను బయటి మార్కెట్లో వ్యాపారస్తులు అమ్ముతున్నారు వీటిని అరికట్టడంలో ప్రభుత్వం ప్రతి సంవత్సరం పూర్తిగా విఫల మవుతుంది ఈ సంవత్సరము వేరుశనగ ఆముదము కంది మొదలగు పంటలు ఎక్కువగా రైతులు సాగు చేసే అవకాశం ఉంది కావున 90 శాతం సబ్సిడీపై రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి కానీ ప్రభుత్వం వ్యాపారస్తుల దగ్గర అధిక ధరలకు కొనుగోలు చేసి సరఫరా చేస్తుంది దీని ద్వారా రైతుల కన్నా వ్యాపారస్తులు ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నారు. ప్రభుత్వ ధనం వృధా కాకుండా మార్కెట్లో ఉన్న ధరకు విత్తనాలు కొనుగోలు చేసి గ్రేడింగ్ చేసి శుద్ధి చేసి రైతులకు ఇవ్వాలి వ్యాపారస్తులు నాన్నతలేని,కచారతో కూడుకున్న వేరుశనగ విత్తనాలు సరఫరా చేస్తున్నారు. దీనిని ప్రభుత్వం అనుమతించరాదు పత్తి విత్తనాలు ప్రతి సంవత్సరము ఇతర రాష్ట్రాల నుండి లేదా మన జిల్లా నుండి రోజు విత్తనాలు విక్రయాలు చేస్తారు విత్తనాలు నింపి ప్రభుత్వా అనుమతి లేకుండా వాటిని సరఫరా చేస్తున్నారు అందమైన ప్యాకెట్లు రంగురంగుల ప్యాకెట్లతో ఈ విత్తనాలను విక్రయిస్తారు గ్రామీణ ప్రాంతాల్లో పత్తి విత్తనాలు మిరప విత్తనాలు కూడా విక్రయిస్తారు వీటిని కొని రైతులు చాలా నష్టపోతున్నారు పంట దిగుబడి రాదు పూతకాయ కూడా రాకుండా రైతుల లక్షల రూపాయలు నష్టపోయిన సందర్భంగా చాలా ఉన్నాయి కావున ప్రభుత్వ అనుమతులు లేని విత్తనంలో మీరు ఏమాత్రం అంగీకరించకూడదు అనుమతించకూడదు. ఈ సందర్భంగా జెడి కి కొన్ని డిమాండ్స్ వివరించారు ముఖ్యంగా నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు సరఫరా చేయాలని, వ్యాపారస్తులు లూజు విత్తనాలు అమ్మితే వారిపై వెంటనే అధికారుల క్రిమినల్ కేసులు పెట్టి సీజ్ చేయాలని చెప్పి, సకాలంలో బ్యాంకు అధికారులు రైతులకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండలం కార్యదర్శి బి బి రాముడు, బోయ రాజు, ఉమర్ భాషా పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించి పరిశ్రమలలో ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించి జిల్లాలో ఉన్న పరిశ్రమలలో వారికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఉపాధి కల్పన అధికారిని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అంశం పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్, ఐటిఐ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు కన్స్ట్రక్షన్ రంగాలు, ఎక్కువ డిమాండ్ ఉన్న రంగాలలో శిక్షణ తీసుకోవాలని ఆసక్తి ఉంటే, వారి వివరాలను సేకరించాలన్నారు. 'డ్రోన్ సిటీ' వస్తున్న నేపథ్యంలో, విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీలో శిక్షణ ఇవ్వడంపై దృష్టి సారించాలన్నారు. దీని కోసం ×××ుణవీ వంటి సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. మహిళలకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో శిక్షణ ఇవ్వడం, వారు తయారు చేసిన ఉత్పత్తులను (ఉదాహరణకు: చిరుధాన్యాల ఉత్పత్తులు – వీఅశ్రీశ్రీవ్ం) అన్ని రిటైల్ షాపులకు సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రీన్ స్కిల్లింగ్ కాన్సెప్ట్ కింద పునరుత్పాదక ఇంధన రంగంలో యువతకు శిక్షణ ఇచ్చి 12,000 ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నెడ్ క్యాప్, ఉపాధి కల్పన అధికారిని ఆదేశించారు. ఐటిఐ, పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులకు, ఉన్నత విద్యలో ఆసక్తి ఉన్న వారికి స్కిల్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇప్పించి, ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, ఇండస్ట్రీస్ జిఎం అశోక్ కుమార్, డి ఈ ఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పిఓ లోక రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళా ప్రాంగణం (శక్తి సదన్) ను ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళాప్రాంగణం (శక్తి సదన్) ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. వన్ స్టాఫ్ సెంటర్లో చేరే వారి వివరాలు వారి రికార్డులను సక్రమంగా మెయింటైన్ చేయాలని అలాగే సంబంధిత అధికారుల సంతకాలు కచ్చితంగా తీసుకోవాలని అక్కడ సిబ్బందిని ఆదేశించారు. బాధితులకు విక్టిమ్ కంపెన్సేషన్ త్వరగా అందేలా కృషి చేయాలని అక్కడికి సిబ్బందిని ఆదేశించారు. ఈ సదస్సులో అక్కడ ఉన్న నివాసితులకు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. వారి భోజన వసతి సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఏవైనా చట్ట పరమైన సమస్యలు వస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు కాల్ చేస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు, తదితరులు పాల్గొనారు.



## భవన నిర్మాణ కార్మికులకు 'సంక్షేమ' భరోసా: నాలుగు పథకాల ద్వారా ఆర్థిక సాయం

### - మార్చి 1 నుండి అమలు; కార్డులను రెన్యువల్ చేసుకోవాలి

### డోన్ సహాయ కార్మిక శాఖ అధికారి బి శోభారాణి వెల్లడి



**నందిపత్రిక –డోన్** కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా నిలిచిపోయిన పథకాలను పునరుద్ధరిస్తూ, మార్చి 1వ తేదీ నుండి లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు డోన్ సహాయ కార్మిక శాఖ అధికారి బి. శోభారాణి తెలిపారు. గురువారం పాతపేటలోని కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొనే వివిధ సందర్భాల్లో భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ప్రధానంగా నాలుగు రకాల పథకాలను అమలు చేస్తోందని ఆమె వివరించారు. మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో 20వేల రూపాయలు,కార్మికుల కుటుంబంలో జరిగే వివాహాలకు 20వేలు కార్మికుడు సహజంగా మరణిస్తే వారి కుటుంబానికి 60వేలు ఆర్థిక భరోసా, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం 20వేలు అందజేస్తుంది. ఈ పథకాలు వర్తించాలంటే కార్మికులు తప్పనిసరిగా భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నందు తమ పేర్లను నమోదు చేసుకోవాలని శోభారాణి సూచించారు. ఇదివరకే గుర్తింపు కార్డులు (లేబర్ కార్డులు) ఉండి, గడువు ముగిసిన వారు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని కోరారు. కార్డు ఉన్న వారికి మాత్రమే ఈ ఆర్థిక సాయం అందుతుందని స్పష్టం చేశారు.అర్హులైన కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తులు ఇతర వివరాల కోసం డోన్ పాతపేటలోని సహాయ కార్మిక శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె కోరారు. కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

# నీటి భద్రత, సంరక్షణ లో సాగునీటి సంఘాల పాత్ర కీలకం

### జలధార - జల హారతి కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలి జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో.....**నీటి భద్రత, సంరక్షణ లో సాగునీటి సంఘాల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జలధార – జల హారతి కార్యక్రమ నిర్వహణపై సాగునీటి సంఘాల అధ్యక్షులు, జలవనరుల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జలధార – జల హారతి కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలన్నారు..భూగర్భ జలాలు మట్టాన్ని పెంపొందించడం, నీటి వనరులు సంరక్షణ, సాగునీటి వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. గ్రామ పరిసరాల్లో ఉన్న చెరువులు, కుంటలు, కాల్వలలో పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగింపు, చెరువులు, కాలువల అనుసంధానం, భూగర్భ జలాల సంరక్షణ కోసం సూక్ష్మ నీటి సాగును ప్రోత్సహించడం, చెక్ డ్యాములు, వర్షపు నీటిని ఒడిసి పట్టడం.. తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.జిల్లాలో ప్రతి గ్రామంలో నీటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి , భూగర్భ జలాలను ఏ విధంగా పెంచుకోవాలి అన్న అంశాలపై చర్చించాలన్నారు.

గత సంవత్సరం జిల్లాలో మంచి వర్షాలు పడటం వలన జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జల మట్టం 6.6 మీటర్లుగా ఉందని, కానీ కోసిగి ప్రాంతంలో 27 మీటర్ల లోతులో నీరు ఉన్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో భూగర్భ జలాలు గణనీయంగా పెంచడానికి సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా లో కేవలం 20 శాతం భూములు మాత్రమే నీటి సరఫరా ద్వారా వ్యవసాయం జరుగుతుందని, మిగిలిన 80 శాతం భూములు వర్షాధారం పై ఆధారపడి ఉన్నవని, అందువల్ల నీటి ని కాపాడుకొని భూగర్భ జలాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే వరి పంటకు 22 శాతం నీరు అధికంగా ఖర్చవుతుందని, వరికి బదులుగా ఇతర పంటలను పండించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జలవనరుల శాఖ, అటవీ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలు, డ్వామా తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్




అధికారులను ఆదేశించారు.తుంగభద్ర ఎల్ఎల్సీ కాలువకు మరమ్మత్తుల నిమిత్తం రూ.380 కోట్ల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రా రెడ్డి , ఏపీ సాక్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ మూర్తి ,ఈఈ వెంకట రాముడు , డిఈ లు కృష్ణన్న , షఫీల్లా , నారాయణ, జిలాని బాషా, విద్యాసాగర్ లు ,నీటి సంఘాల అధ్యక్షులు రామస్వామి, గోవర్ధన్ రెడ్డి , తుగ్గలి రామాంజనేయులు , మాధవరం అనంతసేనారెడ్డి, ఏపీ సాక్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ మూర్తి, తుంగభద్ర ప్రాజెక్ట్ ఎల్ ఎల్ సి సాగు నీటి సంఘం అధ్యక్షులు టిప్పుసుల్తాన్ , గాజుల దిన్నె ప్రాజెక్ట్ మల్లికార్జున గౌడ్ మరియు స్థానిక వాటర్ యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## డా.బైరెడ్డి శబరి కి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నియామకం సందర్భంగా కేక్ కట్ చేసిన రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్



**కర్నూలు ప్రతినిధి నంది పత్రిక** రాయలసీమవిశ్వవిద్యాలయం ముందు గురువారం రాయలసీమ ఉద్యమ యువ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి సమైఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు,రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్ మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఇచ్చినందుకుగాను రాయలసీమ విశ్వవిద్యాలయం ముఖ ద్వారం ముందు కేక్ కట్ చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా రాయలసీమ సమస్యలు,రాష్ట్ర దేశ సమస్యలను పార్లమెంట్లో బైరెడ్డి శబరి ప్రజల గొంతుకై వినిపిస్తుందని,ఈ పదవి బాధ్యతలు అప్పగించడం మరొక మైలురాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ యూనివర్సిటీ నాయకులు ప్రభుదాస్,శివ గణేష్ నాయక్,ప్రేమ్ కుమార్,సన్ని,విశ్వ,వంశీ, హరికృష్ణ ,మురళీ, క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది మరింత కఠిన వేసవి.. హెచ్చరిస్తున్న వాతావరణ నిపుణులు

ఆంధ్రప్రదేశ్‌ను తీవ్రమైన ఎండలు, వడగాల్పులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ఒక్కరోజే నంద్యాల జిల్లా సంజామలలో అత్యధికంగా 45.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే మే, జూన్ నెలల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయని, ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటవచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. గురువారం రాష్ట్రంలోని 215 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కోస్తా, రాయలసీమ ప్రాంతాలు వేడికి అట్టుడికిపోయాయి. శుక్రవారం కూడా మన్యం, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో 43-44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సుమారు 30 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, మరో 55 మండలాల్లో వడగాల్పుల ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. ఈ ఏడాది వేసవి తీవ్రతకు బలహీనపడిన తూర్పు గాలులే ప్రధాన కారణంగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో వేడిని తగ్గించే తూర్పు గాలుల ప్రభావం తగ్గింది. అదే సమయంలో, ఉత్తరాది నుంచి వీస్తున్న పొడి, వేడి గాలులు దక్షిణాది రాష్ట్రాలపైకి ప్రభావం చూపుతున్నాయని ఇస్రో నిపుణులు తెలిపారు. దీనికి తోడు, పసిఫిక్ మహాసముద్రంలో లానినా బలహీనపడటం కూడా వాతావరణం వేడెక్కడానికి దోహదం చేస్తోందని వారు అంచనా వేస్తున్నారు.

## ఉస్మానియాలో విషాదం.. సీనియర్ వైద్యుల వేధింపులతో పీజీ వైద్య విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సీనియర్ వైద్యుల నుంచి వేధింపులు, కుల వివక్ష భరించలేక ఓ పీజీ వైద్య విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. జనరల్ సర్జరీ విభాగంలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న డాక్టర్ కాట్రావత్ సురేశ్ నాయక్ (29) గురువారం హాస్టల్ గదిలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల సమీపంలోని పాల్గడ్డ తండాకు చెందిన సురేశ్ మూడు నెలల క్రితమే పీజీ కోర్సులో చేరాడు. రిజర్వేషన్ కోటాలో సీటు సులువుగా వచ్చిందంటూ సీనియర్లు తనను కులపరంగా వేధించేవారని, అదనపు డ్యూటీలు వేస్తూ తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారని సురేశ్ తన తల్లి నాగమణికి ఫోన్‌లో చెబుతూ బాధపడేవాడు.

# మహిళల పై నేరాల నివారణ కు అవగాహన కార్యక్రమం.





**“ మీ రక్షణ - మా బాధ్యత “**

**అవగాహన ర్యాలీకి శ్రీకారం.**

**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన...**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ .**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** మహిళల పై నేరాల నివారణ కు అవగాహన కల్పించేందుకు “ మీ రక్షణ – మా భాధ్యత పేరుతో కర్నూలు మెడికల్ కళాశాల ఆటోడియంలో గురువారం అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు .ఈ సంధర్బంగా కర్నూలు ఎస్పీ మాట్లాడుతూ...మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. సమస్యల విషయం లో సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని మహిళలకు పిలుపునిచ్చారు. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చట్టాల పై అవగాహన పెరిగితే నేరాలు తగ్గుతాయన్నారు. మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర సహాయం కోసం 112, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలన్నారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాలు, పట్టణాలు ,గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించామన్నారు. నిరంతరం మహిళల భద్రత, రక్షణకు అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.మహిళలతోపాటు యువతకు కూడా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.మహిళా పియస్ డిస్పీ ఉపేంద్రబాబు మాట్లాడుతూ... తల్లిదండ్రులు పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలన్నారు. వారి గురించి వాకాబు చేస్తూ ఉండాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ లు డా. శ్రీరాములు మాట్లాడుతూ... మహిళలు అత్యవసర సమయంలో శక్తి యాప్ వినియోగించాలన్నారు. సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు.రిటైర్డ్ ఐసీడిఎస్ అధికారి జుబేదా బేగం మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలకు మంచి విలువలు నేర్పించాలన్నారు. అనంతరం ఎస్పీ మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, డాక్టర్ల ను శాలువా , మెమొంటోతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్ర బాబు, వైస్ ప్రిన్సిపల్ లు డా. శ్రీరాములు, డా. సింధియా శుభప్రద, జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డా. మాధవి శ్యామల ఐసిడిఎస్ నుండి అనురాధ, అడ్వకేట్ నాగలక్ష్మి, సిఐ లు మధుసూదన్ రావు,రామయ్య నాయుడు, శేషయ్య, శివశంకర్ , విక్రమ సింహ , మన్సురుద్దీన్, మారుతి శంకర్, శ్రీధర్ , మహిళా శక్తి టీం పోలీసులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ...

**-8 మంది మృతి,13 మందికి తీవ్ర గాయాలు --**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ,**





**మంత్రాలయం , ఏప్రిల్ 16,(మనం న్యూస్ ) :**మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.. కర్ణాటక రాష్ట్రం చిక్క మంగళూరు జిల్లా తరికిరీ తాలూక ఉదయ్ గ్రామానికి చెందిన 21మంది బొలెరో వాహనంలో ఎమ్మిగనూరు నుంచి మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి వస్తుండగా , మంత్రాలయం నుంచి ఎమ్మిగనూరు వైపు వెళుతున్న రెడిమిక్స్ ట్యాంకర్ ను బొలెరో వాహనం డ్రైవర్ నిద్రమత్తులో వేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటనలో అక్కడికక్కడే 5 మంది మృతి చెందగా, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మరో ముగ్గురు మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు, ఎస్సై మల్లికార్జున, హటావుటన సంఘటన స్థలాన్ని చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.కుమార్ (60), దీపిక వీణ (35), సునిల్,(40) బెల్లి (3) పుట్టమ్మ, (60) మీనాక్షి (60),తాయమ్మ అలియాస్ యశోద (50) లోలాకి పోలీసులు గుర్తించారు. తశీగి ,నవీన్,జయమ్మ సంచన, అమృత,తంగి తేజస్విని సుమ ధన్యశ్రీ,దీపక్, దీక్షిత్,ప్రతాప్,భారతి,సునిల్, స్వల్ప గాయాలయ్యాయి. మృతుల్లో ఐదుగురు మహిళలు , చిన్నారి ఉన్నారు. మృతదేహాలను క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్:– మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామ శివారులో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏంవీఐ అధికారులు పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు , ఎస్ ఐ మల్లికార్జున నుఅడిగి తెలుసుకున్నారు..నిద్ర మత్తు కారణంగా నే ప్రమాదం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనం కు ఎలాంటి పర్మిట్ లేనట్టు గుర్తించడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపిన మల్లెల పుల్లారెడ్డి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు గౌరవనీయులు బైరెడ్డి శబరి నిన్నటి రోజున తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించబడినందులకు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయుచున్నాను .డాక్టర్ బైరెడ్డి శబరి రానున్న రోజుల్లో రాజకీయ0గా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజాసేవకు అంకితం కావాలని తండ్రి బాటలోనే పయనిస్తూ తండ్రికి తగ్గ తనయురాలుగా జిల్లాలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని ప్రజాసేవకు అంకితం కావాల్సిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఉన్నత విద్యావంతురాలు అయిన బైరెడ్డి శబరి ని ఈ పదవిలో నియమించిన పార్టీ అధినేత గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు కి అలాగే పార్టీ వర్కింగ్ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ కి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీమ పౌరుషం ఉంటే సీమ రావాల్సిన నీటి హక్కులను ప్రశ్నించాలి.

**.నేషనల్ లా యూనివర్సిటీ ను కూడా తిరిగి తీసుకొనేందుకు టిడిపి కూటమి నేతలు ఆలోచించండి**

**పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సమాలోచన కార్యక్రమం.వైయస్ఆర్ సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ఆదేశానుసారం రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సమాలోచన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి హాజరయ్యారు. అనంతరంకాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ..9 సంవత్సరాలగా ముఖ్యమంత్రి గా చంద్రబాబు రాయలసీమకు చంద్రబాబు ఏమీ చేశారో చెప్పాలి.గోరుకల్లు రిజర్వాయర్, ఎస్ఆర్బిసి గత ముఖ్యమంత్రి ప్రారంభిస్తే వాటిని నిర్మాణం చేయకుండా చంద్రబాబు నిర్లక్ష్యంగా చేశారు.వాటిని గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు..ఎస్ఆర్బిసి, హంద్రీనీవా నీరు తీసుకుంటున్నామంటే కారణం వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక్కరే.ముచ్చుమర్రి నుండి నీటిని తీసుకునేందుకు వైఎస్ రాజశేఖరరెడ్డి చర్యలు తీసుకున్నారు.చంద్రబాబు హయాంలో ఏ ప్రాజెక్టు ను పూర్తి చేయలేదు.శ్రీశైలం ప్రాజెక్టు నుండి తెలంగాణా ప్రభుత్వం నీటిని తోడేస్తుంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో సీమ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తీసుకునేందుకు పనులు ప్రారంభించారు..ఈ ఎత్తిపోతల పథకం దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశారు. దీనిని పూర్తి చేసి సీమ ప్రజలకు మేలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కర్నూలు జిల్లాలో వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేయాలి, కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకపోతే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో వీటిని పూర్తి చేస్తాం..సీమ పౌరుషం ఉంటే సీమ రావాల్సిన నీటి హక్కులను ప్రశ్నించాలి.నేషనల్ లా యూనివర్సిటీ ను కూడా తిరిగి తీసుకొనేందుకు టిడిపి కూటమి నేతలు ఆలోచించాలి..లేదంటే సీమ ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. సీమ ప్రాంత అభివృద్ధి కోసం వైఎస్ఆర్సీపీ పోరాటం చేద్దాం అని అన్నారు..చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గ్రామ స్థాయి నుండి చైతన్యం చేసి సీమ హక్కుల కోసం పోరాటం చేయాలి, ప్రతిఘటించాలి అని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అన్నారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ,మాజీ మంత్రి సాకె శైలజానాథ్ , కర్నూలు జిల్లా అబ్జర్వర్ గంగుల ప్రభాకర్ రెడ్డి ,కర్నూలు పార్లమెంట్ సమన్వయ కర్త బుట్టా రేణుక కర్నూలు జిల్లా అన్ని నియోజకవర్గాల ఇంచార్జ్ లు ఆదోని మాజీ శాసనసభ్యులు శ్రీ వై సాయి ప్రసాద్ రెడ్డి , మంత్రాలయం శాసన సభ్యులు వై బాల నాగిరెడ్డి , ఆలూరు శాసన సభ్యులు విరూపాక్షి , ఎమ్మిగనూరు ఇంచార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి, పత్తికొండ మాజీ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి, కర్నూలు జడ్పీటీసీ ఛైర్మన్ పాపిరెడ్డి , ఎమ్మెల్సీ డా. మధు సూదన్ , రాష్ట్ర అధికార ప్రతినిధి బీవై రామయ్య గారు, రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి , విజయా డైరీ ఛైర్మన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డి , పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో సంపూర్ణ అన్నదాన సేవకు రూ. 2లక్షల విరాళం



**మంత్రాలయం , 16,మనం న్యూస్ :–** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో దినైక సంపూర్ణ అన్నదాన సేవకు బెంగళూరుకు చెందిన సూర్యనారాయణ కుటుంబ సభ్యులు రూ. 2లక్షల విరాళంగా ఇచ్చినట్లు మఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు గురువారం తెలిపారు. వారికి మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు ఫల మంత్రాక్షితాలు ఇచ్చి ఆశీర్వదించారు..

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించండి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో...**రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్య అధికారులను ఆదేశించారు.గురువారం కమంత్రాలయం మండలం చిలకలడోణ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య చికిత్స పొందుతున్న బాధితులను కలెక్టర్ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో తెల్లవారుజామున 3:00 నుండి 3:30 గంటల ప్రాంతంలో 23 మందితో చిక్ మంగళూరు నుండి మంత్రాలయం వెళ్తున్న ఒక ఓపెన్ టాప్ బొలెరో వాహనం, ఎమ్మిగనూరు నుండి మంత్రాలయం వెళ్లే మార్గంలో ప్రమాదానికి గురైందన్నారు. మంత్రాలయానికి దాదాపు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిలకలడోన – గూడూరు క్రాస్ వద్ద గల టోల్ ప్లాజా సమీపంలో సిమెంట్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ప్రయాణం చేస్తున్న 23 మందిలో 8 మంది మరణించారన్నారు. వీరిలో ఇద్దరు పురుషులు, ఐదుగురు మహిళలు మరియు ఒక చిన్నారి ఉన్నారన్నారు. గాయపడిన వారిలో ప్రస్తుతం ఆరుగురు కర్నూలు ++ం లో, ఇద్దరు ఆకాష్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. వీరిలో ఇద్దరికి తలకి తీవ్ర గాయాలు అవ్వడంతో వారి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఎమ్మిగనూరు ఏరియా ఆసుపత్రిలో ఉన్న 8 మృతదేహాలకు పోస్ట్‌మార్టం పూర్తి చేసి, వారిని స్వస్థలమైన చిక్ మంగళూరుకు పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మరికొందరు స్వల్ప గాయాలతో ఎమ్మిగనూరులో చికిత్స పొందుతున్నారన్నారు.కలెక్టర్ వెంట కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17 వ తేదీన ప్రతి నియోజక వర్గంలో “నారీ శక్తి వందన్ అధినియం“ ప్రత్యేక కార్యక్రమాలు

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**నారీ శక్తి వందన్ అధినియం బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన సందర్భంగా ఈ నెల 17 వ తేదీన ప్రతి నియోజక వర్గంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.గురువారం నారీ శక్తి వందన్ అధినియం కార్యక్రమాల నిర్వహణపై కలెక్టర్ నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఐసిడిఎస్,డిఆర్డిఏ, మెప్మా జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పిస్తూ, నారీ శక్తి వందన్ అధినియం పేరుతో పార్లమెంటులో 16 వ తేదీ సవరణ బిల్లు ప్రవేశ పెట్టిన నేపథ్యంలో, చారిత్రాత్మక మలుపుగా భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహి స్తోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో సుమారు 2000 మంది మహిళలతో కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందుకు తగిన వేదికను గుర్తించి అవసరమైన ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. మహిళా శక్తిని సూచిస్తూ, కూచిపూడి నృత్యాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా రంగాలలో గుర్తింపు పొందిన మహిళలను సన్మానించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమ బ్యాక్ డ్రాప్ ను అన్ని నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లకు పంపాలని ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు.. రాష్ట్రస్థాయిలో జరిగే కార్యక్రమం వర్చువల్ గా ప్రసారం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.టెలి కాన్ఫరెన్స్లో ఐసిడిఎస్ పిడి విజయ, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, మెప్మా పిడి శ్రీనివాసులు,నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## మంత్రాలయం , చిలకలడోణ వద్ద రోడ్డు ప్రమాదం

**8 మంది మృతి, 12 మందికి గాయాలు.**

**క్షతగాత్రులను పరామర్శించిన ... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**కర్నూలు జిల్లా , మంత్రాలయం మండలం, చిలకల డోణ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఎమ్మిగనూరులో ప్రాథమిక చికిత్స అనంతరం క్షతగాత్రులను కర్నూలుకు పంపించారు.ఈ సందర్భంగా గురువారం ఉదయం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం 12 మంది కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెల్లవారుజామున బొలెరో వాహన డ్రైవర్ నిద్రమత్తులో వాహనం నడపడంతో డివైడర్ దాటి అవతలి రోడ్డు పై కి వెళ్లి అశోక లై ల్యాండ్ వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు.మంత్రాలయం దర్శనార్థం బొలెరో వాహనంలో కర్ణాటకకు చెందిన 20 మంది భక్తులు ప్రయాణం చేస్తుండగా, ఈ ప్రమాదంలో 8 మంది మృతి చెందినట్లు తెలిపారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ పేర్కొన్నారు.ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.డ్రైవర్లు నిద్ర మత్తులో వాహనం నడపకూడదన్నారు. నిద్ర వస్తే ప్రక్కకు వాహనం ఆపి విశ్రాంతి తీసుకోవాలన్నారు. కర్నూలు ఎస్పీ తో పాటు సిఐలు మధుసుధన్ రావు, శివశంకర్, శేషయ్య ఉన్నారు.

# నోయిడా కార్మికులకు అండగా ఉంటాం

## నోయిడా తరహా తిరుబాట్లు ఏపీ లో తప్పవ్

### నంద్యాల లో సంఘీభావ ర్యాలీ

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 15 ( నంది పత్రిక )** నోయిడా కార్మికుల ఆగ్రహాన్ని చూసైనా అక్కడి ప్రభుత్వాలు కళ్ళు తెరవాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏవి నాగేశ్వరావు, సి హెచ్ నర్సింగ రావులు అన్నారు.నోయిడా లో కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను, అరెస్టులు నిరసిస్తూ సీఐటీయూ ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో సీఐటీయూ కార్యాలయం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు కార్మికులకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ నర్సింగ రావు మాట్లాడుతూ నోయిడా లో మరో అద్భుతం జరగబోతోందని,జాతీయ రహదారి 24 మీద నోయిడా పారిశ్రామిక కార్మికులు లక్షలాది మంది దిగ్బంధం చేయడం జరిగిందన్నారు.అక్కడి కార్మికులు జనవరి నుంచి యూపీ ప్రభుత్వానికి తమ హక్కులకోసం మొత్తుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.దేశంలో ఎక్కడ లేని విదంగా అతి తక్కువ వేతనాలు ఉత్తర ప్రదేశ్‌లోనే చెల్లిస్తున్నా రన్నారు.అత్యంత ఆధునికమైన పారిశ్రామిక ప్రాంతంలో అతి తక్కువ నెలకు 11 వేల రూపాయల జీతాలు చెల్లిస్తు ఎక్కువ శ్రమ చేయించుకుంటున్నారన్నారు.ఆ పక్కనే నేషనల్ హైవేకి రెండో వైపున ఉన్న హర్యానాలో గతంలో నెలకు రూ.14 వేలు ఉన్నదని ఇప్పుడు రూ.19 వేలు చెల్లిస్తున్నారన్నారు. దీని తర్వాత కూడా యూపీ ప్రభుత్వం ఏమాత్రం మారలేదన్నారు. అక్కడ కార్మికులకు ఆదివారం సెలవులు ఉండవని పనిచేస్తే ఓటీ ఉండదని రోజుకు 12 గంటల పని, ఈఎస్ఐ (జూ×), ప్రావిడెంట్ ఫండ్, బోనస్ ఉండదన్నారు.ఏ హక్కులూ లేకుండా కార్మికులను అణచడానికి లేబర్ కోడ్ల అనేది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దాన్ని నోయిడాలో అమలు చేస్తున్నారన్నారు.నోయిడా, గ్రేటర్ నోయిడాతో సహా ఆ ప్రాంతం నేషనల్ కారిడార్ రీజియన్ మొత్తం అంతా కూడా కార్మికులు సమ్మె చేశారన్నారు. ఇదే రకమైనటువంటి పద్ధతి గతంలో కూడా హర్యానాలో చేసిన తర్వాతే జీతాలు పెరిగాయని గుర్తు చేశారు.ఎల్&టి లో 10 వేల మంది కార్మికులు సమ్మె చేశారు, దాని తర్వాతే హర్యానాలో జీతాలు పెరిగాయన్నారు.ఈరోజు బీహార్, అలాగే రాజస్థాన్, ఈ ప్రాంతాలన్నింటిలో కూడా కార్మిక వర్గం, పారిశ్రామిక ప్రాంతాలన్నింటిలో కూడా పెద్ద ఎత్తున తిరుగుబాట్లు జరుగుతున్నాయన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో కూడా రాబోయే కాలంలో నోయిడా తరహా పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని అయన హెచ్చరించారు.మేము జీతాలు పెంచం, 10 గంటల నుంచి 12 గంటల పని కాలం పెంచుతాం, అట్లాగే ఆదివారాలు సెలవు లేకుండా పని చేస్తాం, పర్మనెంట్ చేయం అని రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రగల్భాలు పలుకుతోందని మొండిగా వ్యవహరిస్తోందని దానికి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే రకమైన పద్ధతి రాబోయే కాలంలో జరగబోతోందన్నారు.ఈ నెల 17 నుంచి నంద్యాలలో జరగబోయే సీఐటీయూ రాష్ట్ర మహాసభల్లో కూడా పారిశ్రామిక ప్రాంతాలు యావత్ కార్మిక వర్గాన్ని కూడా కదిలించి ఐక్య పోరాటాలు ఎలా ముందుకు తీసుకు వెళ్ళాలో కూడా చర్చించబోతున్నామని రాబోయే కాలం పోరాటాల కాలం. దానికి యావత్ కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మన హక్కులు పోరాడితేనే వస్తాయని పోరాడకుండా ఏ ఒక్క హక్కు గతంలో రాలేదని,ఇప్పుడు కూడా రాదన్నారు.పోరాటాలను అణచి కార్పొరేట్లకు కొమ్ము కాయడానికి మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడ బీజేపీ, ఇక్కడ తెలుగుదేశం కూటమి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. అందుకని కార్పొరేట్లకు లాభాలు గడిస్తు కార్మికులను అణచి వేస్తున్నారన్నారు.కార్మికుల జీతాలు పాతాళానికి అధోగతిలో ఉన్నాయని యజమానులు బ్రహ్మాండమైన లాభాలు గడిస్తున్నారన్నారు.. అందుకే కార్మిక వర్గం యావత్తూ పోరాటాల్లోకి రావాలని, నోయిడా కార్మికులకు సంఘీభావం తెలియజేస్తూ ఇక్కడి కార్మిక వర్గాన్ని కూడా కదిలించడానికి




ఈ సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికీ నోయిడా లో 400 మందిని అరెస్ట్ చేశారని సమ్మె చేస్తున్న గ్రామాల మీద పడి అరెస్ట్ చేస్తున్నారన్నారు.కేంద్రం మంత్రులు కార్మికులను వాళ్ళను దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారన్నారు.పాకిస్తాన్ ఏజెంట్లు అంటున్నారు. ఇక్కడ జీతాలు పెంచమంటే పాకిస్తాన్ ఏజెంట్లు అనడం దారుణమన్నారు.అధ్యక్షులు ఏవి నాగేశ్వరావు మాట్లాడుతూ ఢిల్లీ చుట్టుప్రక్కల ప్రాంతాల నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రాంతాల కార్మికులు చేస్తున్న పోరాటాలకు సీఐటీయూ మద్దతూ ఇస్తుందన్నారు. కార్మికులు తమ హక్కులకోసం పోరాటాలు చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం కార్మికులపై కేసులు బాణయించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా యూపీ లోని బీజేపీ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని కార్మిక వ్యతిరేక విధానాలను విధానాడాలన్నారు. సీఐటీయూ రాష్ట్ర మహాసభల్లో పారిశ్రామిక వాడల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై చర్చించి వారిని పోరాటాలకు సన్నద్ధం చేయబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, రాష్ట్ర కార్యదర్శులు కే. ధనలక్ష్మి,ఉమామహేశ్వరావు, ఆర్ వి. నరసింహ్మ రావు,సీఐటీయూ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వి. ఎస్ రత్నం,ఏ నాగరాజు,అధ్యక్ష కార్యదర్శులు కే. ఎం డి గౌస్, వెంకట లింగం, సీనియర్ నాయకులు తోట మద్దులు తదితరులు పాల్గొన్నారు.

# వంటగ్యాస్ సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### జిల్లా కాంగ్రెస్ నాయకులు సాంబశివుడు, బతుకన్న



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు ప్రజలకు నిత్యవసర వస్తువయిన వంట గ్యాస్ సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని కర్నూలు జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న అభిప్రాయపడ్డారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో సాంబశివుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో గ్యాస్ ప్రజలకు ఎంతో ఇబ్బందిగా తయారైంది కూటమి ప్రభుత్వం ఎలక్షన్స్ ముందు ప్రజలకు ఎన్నో ఉచిత పథకాలు అని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజలను ఎన్నో కష్టాలు పెడుతున్నారనీ రైతులు ఎరువులు లేక మళ్ళీ ఇప్పుడు గ్యాస్ కష్టాలు పెడుతున్నారు. నిన్నటిరోజున కూటమి ప్రభుత్వ నాయకుడు గ్యాస్ ఏజెన్సీ చుట్టు తిరిగి 20 నుండి 30 రోజులు అయిన కూడా గ్యాస్ ఇవ్వలేదంట. కూటమి ప్రభుత్వ నాయకులకే గ్యాస్ ఇవ్వలేదు ఇక మాములు సామాన్య సాధారణ ప్రజలకు ఏమి న్యాయం జరుగుతుంది. ఈరోజు గ్యాస్ ఏజెన్సీలు వంట గ్యాస్ ను సరైన సమయానికి ప్రజలకు అందువకుండా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని సింగల్ సిలిండర్ ఉన్న సామాన్య ప్రజలు అవస్థలు వర్ణనాతీతమణి ఇటువంటి కూటమి ప్రభుత్వం ఎలక్షన్స్ ముందు అంత మాయమాటలు చెప్పి ప్రజలను ఇంత దారుణంగా మోసం చేస్తే ఆపదలో ఉంటే ప్రజలను ఆదుకుంటే దానిని నిజమైన పార్టీ నిజమైన నాయకులు అంటారు. మన ప్రజా ప్రతినిధులు నిద్ర పోతున్నారా అని ప్రశ్నించారు. వీరు అందరు సంపాదించుకోవాలనే ఆలోచన తప్ప ప్రజలని కాపాడటానికి ఏమి చేయడం లేదు. సంక్షేమము అంటే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తే సంక్షేమం అంటారు. ఎక్కడ చేస్తున్నాడు సంక్షేమం సంక్షేమం లేదు రైతులకు ఎరువులు లేవు కర్నూలు స్మార్ట్ సిటీ లేదు ప్రజలను ఇంత మోసం చేస్తూ రాజకీయం చేస్తూ మేము సాధించాము అన్ని చెప్పుకుంటున్నారు. ఏమి చేశారని సాధించామని చెప్పుకుంటున్నారు. 2 సంవత్సరాలు అయింది. ప్రతి 6 నెలలకు ఒక్క సారి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఇది ఎంతవరకు న్యాయమని కాంగ్రెస్ పార్టీ తరపున అడుగుతున్నామని సాంబశివుడు ప్రశ్నించారు. అనంతరం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న మాట్లాడుతూ గ్యాస్ దేశంలో చాలా కొరత ఉంది ఈ కొరత బీజేపీ ముందు చూపు లేని గ్యాస్ కొరత ఇది ఈ బిజెపి ప్రభుత్వం మోదీ వచ్చినపట్టి నుంచి దేశంలో అన్ని కొరత ఉన్నాయి. బిజెపి ప్రభుత్వం మోదీ వచ్చిన వెంటనే నోట్ల రద్దు చేశారు. బిద ప్రజలు ఇబ్బందులకు గురించేసారు. కరోనా వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురించేసారు. కానీ బిజెపి ప్రభుత్వం మోదీ వచ్చాక ఇప్పుడు గ్యాస్ ఇబ్బందులు. ఇవ్వన్నీ బిజెపి ప్రభుత్వం మోదీ వచ్చాకే వస్తున్నాయి. ఈ బిజెపి పార్టీ మోదీ వచ్చిన్నప్పటి నుంచి ప్రజలను ఇబ్బందికి గురించేస్తున్నారు. కానీ ప్రజలకు ఎ విధమైన ఉపయోగం ప్రజలకు లేదు. మీరు మత కలహాలు పెడ్తున్నారు. కులాలకు మతాలకు చిచ్చులు పెడ్తున్నారు. విభజించి పరిపాలన చేస్తున్నారు. ఈ దేశంలో విభిన్న పార్టీలు అన్ని కలిసి అందరూ ఐకమత్యంగా ముస్లింలు, క్రిస్టియన్స్, హిందువులు అందరు కూడా ఐకమత్యంగా ఉండే ఈ దేశంలో మీరు మత కలహాలు పెడ్తున్నారు. ఈ దేశంలో ఆరాధిస్తున్న దేవుళ్ళను విభజిస్తున్నారనీ బతుకన్న తెలియజేశారు.

# మున్సిపల్ కమిషనర్ పి.విశ్వనాథ్ బదిలీ

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....**కర్నూలు మున్సిపల్ కమిషనర్ పి.విశ్వనాథ్‌ను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వం జీవో నెంబర్ 414 జారీ చేసింది. ఆయన స్థానంలో చల్లా ఓబులేసును నియమించింది.కాగా గతేడాది జులై 11న కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.విశ్వనాథ్, 9 నెలల పాటు నగరానికి సేవలు అందించారు. నగర ప్రజల ఆశలకు, ఆకాంక్షలను అనుగుణంగా పనితీరు కనబరిచారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, మౌలిక సదుపాయాల కల్పన, వినూత్న కార్యక్రమాలతో అనతి కాలంలోనే నగర ప్రజల్లో మెప్పు పొందారు. నగరంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రైవేటు స్థలాల్లో పదుల సంఖ్యలో జెసిబిలతో పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టడంతో పాటు గుత్తేదారులకు ఒకేసారి రూ. 18 కోట్లు, మరోసారి రూ.11 కోట్ల బిల్లులను చెల్లింపులు చేశారు. బుధవారపేట మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ వంటి దశాబ్దాల సమస్య పరిష్కారంలో కీలక పాత్ర పోషించి రాష్ట్ర స్థాయి వార్తల్లో నిలిచారు. దామోదరం సంజీవయ్య కూడలి నుంచి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ.30 కోట్లతో రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను ప్రారంభించారు.పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు క్రమశిక్షణలు తీసుకుని కొన్ని విభాగాలను ప్రక్షాళన చేశారు. అవినీతి నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. తొలిసారి ఆర్వో, శానిటేషన్ ఇన్స్పెక్టర్లుగా మహిళలకు అవకాశం కల్పించారు. మున్సిపల్ కార్యాలయంలో ఫీడింగ్ రూం, హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు.పారిశుద్ధ్యం, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి సారించారు.



'కర్నూలుకు హరితహారం' పేరుతో విడతల వారీగా 30 వేల మొక్కలు నాటించి గ్రీన్ సిటీకి నాంది పలికారు. అందులో ఒకేసారి 6 వేల మొక్కలను సచివాలయాల్లో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. గార్బేజ్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి చెత్త వేయడంపై కఠిన చర్యలు చేపట్టారు. రాత్రివేళల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ ప్రతి వీధి గోడలపై సిబ్బంది వివరాలు అందుబాటులో ఉంచి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచారు. యువత, విద్యార్థుల సహకారంతో విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఆర్థిక వనరుల సమీకరణపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఎల్ఆర్ఎస్, బిపియస్, పన్ను వసూళ్లను ప్రతిరోజూ సమీక్షిస్తూ లక్ష్యాలను సాధించారు. విస్తరిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ఆదాయం సమకూర్చేందుకు చర్యలు చేపట్టారు. స్మార్ట్ సిటీ కింద పార్కులు, సెంట్రల్ మిడియన్స్ అభివృద్ధికి చొరవ చూపించారు.కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతన బిల్లులను ప్రతి నెల 20వ తేదీకే పంపేలా చర్యలు తీసుకున్నారు. గుత్తేదారులు, ఏజెన్సీల ద్వారా పనిచేసే కార్మికులకు నెలనెలా వేతనాలు అందేలా చూసారు. పారిశుద్ధ్య కార్మికుల కోసం రూ.82 లక్షలతో 21 రకాల పరికరాలు కొనుగోలు చేశారు. పండుగలు, ఉత్సవాల సందర్భాల్లో కార్మికులను ప్రోత్సహించారు.నగర అభివృద్ధిలో భాగంగా నూతన కార్యాలయ పనులను వేగవంతం చేసి తాత్కాలిక కార్యాలయాన్ని తరలించారు. కుక్కల బెడద నివారణకు తాత్కాలిక డాగ్ షెల్టర్ ఏర్పాటు చేసి సంతాన నిరోధక చికిత్సలను పెంచారు. నగర కూడళ్లలో బ్యానర్లు, పోస్టర్ల నిషేధాన్ని కఠినంగా అమలు చేశారు. కొత్త కూడళ్ల ఏర్పాటు, కుదింపు పనులు చేపట్టారు. ఈట్ స్ట్రీట్లు, వెండర్ జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించారు.జగన్నాథ గుట్టపై టిడ్కో గృహాలను మరమ్మత్తులు పూర్తి చేసి వందలాది పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గృహాల కోసం డీడీలు కట్టిన వారికి తిరిగి చెల్లింపుల కోసం ప్రభుత్వంనుంచి నిధులు మంజూరు చేయించారు. భవన నిర్మాణ వ్యర్థాలను శాస్త్రీయంగా సేకరించే విధానాన్ని అమలు చేశారు. గడియారం ఆసుపత్రి అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల సహకారంతో చర్యలు చేపట్టారు.ప్రజలతో నేరుగా మమేకమయ్యే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్, ప్రతినెలా డయల్ యువర్ కమిషనర్, ప్రతి శుక్రవారం ఓపెన్ ఫోరం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.వచ్చిన కొత్తలో సంతోష్ నగర్ వద్ద పైప్లాన్ లీకేజీ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ట్యాంకర్ల ద్వారా పక్కా ప్రణాళిక ద్వారా తాగునీటి సరఫరా చేశారు. నిపుణుల సహాయంతో చాకచక్యంగా లీకేజీలను సమర్థవంతంగా నివారించారు.

# పన్ను చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు ఉపయోగించుకోవాలి

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగరపాలక సంస్థకు సంబంధించి ఆస్తి పన్ను చెల్లింపులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఆస్తి పన్ను చెల్లింపులకు ఏర్పాటు చేసిన 6 ప్రత్యేక కౌంటర్లను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. ఏప్రిల్ 30 లోపు ఆస్తి పన్నుపై 50 శాతం వడ్డీ రాయితీని వినియోగించుకునే అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. శివారు ప్రాంతాల ప్రజలు కార్పొరేషన్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా తమ ప్రాంతాలకు సమీపంలోని సచివాలయాల్లోనే ప్రత్యేక కౌంటర్లలో చెల్లింపులు చేసుకోవచ్చన్నారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయాలు, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయాలు, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయాలు, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయాలు, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ఈ ప్రత్యేక కౌంటర్లు అమల్లో ఉన్నాయని తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో జనరద్దీ, ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.

# పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, గవర్నమెంట్ రిటైర్డ్ ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం

**కర్నూలు నంది పత్రిక బ్యూరో ....** పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, గవర్నమెంట్ రిటైర్డ్ ఉద్యోగులు వివిధ హోదాలలో పనిచేస్తూ పదవి విరమణ చేసిన ఉద్యోగుల సమావేశము గురువారం ఎంపీపీ హాలు నందు వై.వి. రమణ గోపాలరావు, ఎన్ మనోహర్ మాణిక్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని, 44 కార్మిక చట్టాలు బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాల స్థానంలో కేవలం 4 చట్టాలుగా మార్చి ఉద్యోగులు , కార్మికులకు తీవ్రమైన ద్రోహం చేసింది. మోడీ ప్రభుత్వం రద్దు చేసిన 44 చట్టాలను యధా విధంగా కొనసాగించే వరకు పోరాడాలని ,మోడీ ప్రభుత్వం నికి గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి పులుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ, కార్మిక చట్టాలపై మోడీ ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన 30 కోట్ల మంది సమ్మెలో పాల్గొని హెచ్చరిక చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తూ పదవి విరమణ చేసిన ఉద్యోగులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. వైయస్సార్ పార్టీ , చంద్రబాబు ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తామని ఇచ్చిన మాట తప్పి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులందరికీ 5 నర సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని, ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వమే 20 లక్షల రూపాయలు కేటాయించి , ఇల్లు నిర్మించుకోవడానికి జాతీయ బ్యాంకులతో సంప్రదించి కూటమి ప్రభుత్వం బ్యాంకులకు పూచి ఉంది తీసుకున్న 20 లక్షల రుణం విశ్రాంతి ఉద్యోగులు బ్యాంకుల ద్వారా తీసుకుంటున్న పెన్షన్ నుంచి రికవరీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బస్తిపాటి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ వృత్తాపంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని విధాల సౌకర్యాలు అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయకుండా ఆందోళనలు నిర్వహించాలని సీనియర్ సిటిజన్ హక్కులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని , సీనియర్ సిటిజన్ కు రైలలో రద్దు చేసిన రాయితీని యధా విధంగా కొనసాగించాలని, వీరు చేసే ఆందోళనలకు ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రజా సమస్యల పరిష్కారం కొరకు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ టి రామాంజనేయులు మాట్లాడుతూ రిటైర్డ్ అయిన గవర్నమెంట్ ఉద్యోగస్తులకు సీనియర్ విజన్ కమిటీ పి. ఆర్.సి ని వెంటనే ప్రకటించి చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న 4 డీ ఏ లు, అరియర్స్ ఇవ్వాలి 30% ఐ.ఆర్ ప్రకటించాలన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో మేలు చేసే ఆందోళనలకు ఏఐటియుసి పూర్తి సంఘీభావం తెలియజేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక... కన్వీనర్స్ గా 1. వై .వి రమణ 2. మనోహర్ మాణిక్యం.3. గోపాల్ రావు. తో పాటు కమిటీ సభ్యులుగా సబీర్, చిదంబరం, రాఘవేంద్ర, అజ్మీర్ షరీఫ్, రహమతుల్లా గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సమావేశంలో పాల్గొన్న వారు జబ్బర్ ,మద్దిలేటి, వెంకటస్వామి గోపాలరావు పాల్గొన్నారు.




# దేవమ్మ మడుగు లో ఇసుక అక్రమ ఇసుక రవాణా జరుగకుండా కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి.

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**దేవమ్మ మడుగు లో ఇసుక అక్రమ ఇసుక రవాణా జరుగకుండా కఠిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి హెచ్చరించారు.గురువారం కర్నూలు మండలం ఆర్.కె. దుద్యాల గ్రామం వద్ద తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరి హద్దుల్లో ఉన్న దేవమ్మ మడుగు చెరువును పరిశీలించారు. ఇసుక అక్రమ రవాణా, నీటి నిల్వ సామర్థ్యం, తాగునీటి సమస్య అంశాల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాల సరి హద్దుల్లో ఉన్న దేవమ్మ మడుగుకు సంబంధించి తెలంగాణ వైపు నుండి ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్రమ రవాణా వల్ల చెరువుల స్థితి దెబ్బతినడం మాత్రమే కాకుండా భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. పొరుగు రాష్ట్రంతో ముడిపడిన సమస్య అయినందున ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు..ఈ ప్రాంత ప్రజలకు దేవమ్మ మడుగు ముఖ్యమైన నీటి వనరుగా ఉండటంతో, సాగునీరు, త్రాగునీటి అవసరాలను సమర్థవంతంగా తీర్చేలా ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. అలాగే, చెరువులో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా భూగర్భ జలాల స్థాయిని పెంపొందించేందుకు అధికారులు సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలంలో వచ్చే నీటిని సమర్థవంతంగా నిల్వచేసి, గ్రామానికి దీర్ఘకాలిక ప్రయోజనం కలిగే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్ట్యా, నీటి వనరుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, స్థానిక సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సందీప్ కుమార్, జడ్పీ సీఈవో జి.వి రమణా రెడ్డి, అడిషనల్ కమిషనర్ ఆర్. జి.వి కృష్ణ, తహశీల్దార్ రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# జనాభా స్వీయ గణన పై అవగాహన



**మద్రిపాడు ఏప్రిల్ 16నంది పత్రిక :** జనాభా గణన 2027 రెండవ విడత శిక్షణలో భాగంగా పౌరులు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే స్వీయ గణన(సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై ఎన్యూమరేటర్ లు మరియు సూపర్వైజర్లకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా మండల తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ స్వీయ గణన ప్రక్రియ ఈనెల 16 నుంచి 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందనీ,ఈ ప్రక్రియలో ్ట్రజూం://ంవ.ఎవఅంబం.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయి,ఇంటి యొక్క జియో లొకేషన్‌ను ఎంచుకొని,ఎవరి ఇంటి వివరాలను వారే స్వయంగా నమోదు చేసుకోవచ్చని,నమోదు చేసిన వివరాలను జనగణన సర్వేలో భాగంగా 01-05-2026 నుండి 30-05-2026 వరకు క్షేత్ర సందర్శన సమయంలో ఇంటి వద్దకు వచ్చే ఎన్యూమరేటర్ మన గృహాన్ని మరలా సర్వే చేయకుండా,మన సమయం వృధా కాకుండా సెల్ఫ్ ఎన్యూమరేషన్ ను పరిశీలించి ధ్రువీకరిస్తారని,కావున ఈ అవకాశాన్ని వినియోగించుకొని పోర్టల్ ద్వారా మీ వివరాలను నమోదు చేసుకోవాలని,అలాగే సన్నిహితులకు మరియు పరిచయస్తులకు కూడా ఈ విషయాన్ని తెలియచేసి విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ రామ్ కిషోర్,ఫీల్డ్ ట్రైనర్ లు హరనాథ్,రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్యే , టీడీపీ ఇన్చార్జ



**మంత్రాలయం , ఏప్రిల్ 16,(మనం న్యూస్) :** మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామ సమీపంలో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి , వైఎస్సార్ సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని రోడ్డు ప్రమాదం పరిస్థితి పై మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మిగనూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి తహశీల్దార్ రమాదేవి తో కలిసి మృతదేహాలను పరిశీలించి , క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహాలను తరలించడానికి ప్రభుత్వం తరఫున అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. వారితో పాటు టీడీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ , మంత్రాలయం టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు , ఉన్నారు.

# బందెల దొడ్డి స్థానంలో మరుగుదొడ్లు ఏర్పాటు.





**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 16 (నంది పత్రిక):** మండల కేంద్రంలోని అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న బందెల దొడ్డి స్థానంలో నూతన మరుగుదొడ్లను నిర్మించేందుకు గురువారం గ్రామ పెద్దలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే గ్రామంలో పూర్వం నుండి ఉన్న బందెల దొడ్డి స్థానంలో ప్రయాణికుల సౌకర్యార్థం పంచాయతీ నిధులతో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో గ్రామ పెద్దలు జెసిబి సహాయంతో బందెల దొడ్డిని పడగొట్టారు.

**తాత్కాలిక అనుమతులు మాత్రమే ఇచ్చాము.** గ్రామంలో ఉన్న పురాతన రెడ్డి చావిడి ని గ్రామంలో త్వరలో జరగబోయే పెద్దమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం గ్రామ పెద్దల కోరిక మేరకు తాత్కాలికంగా రెడ్డి చావిడిని పడగొట్టి బయలు ప్రాంతం చేయడానికి మాత్రమే తాత్కాలిక అనుమతులను ఇవ్వడం జరిగిందని, గ్రామ చావిడి స్థలంలో నూతనంగా ఎలాంటి కట్టడాలకు ఎవరికి అనుమతులు ఇవ్వలేదని తహసీల్దారు నాగ వీణ తెలిపారు.

# వైఎస్సార్సీపీ జిల్లా యువజన విభాగ కార్యదర్శిగా పోతిరెడ్డి రజినీకాంత్ రెడ్డి



**నందిపత్రిక -ప్యాపిలి** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా యువజన విభాగ జిల్లా వింగ్ కమిటీ కార్యదర్శిగా పోతిరెడ్డి రజినీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు యువజన విభాగం సమన్వయకర్తలు ఈ మేరకు నియామక ఉత్తర్వులను జారీ చేశారు.రజినీకాంత్ రెడ్డి గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, క్షేత్రస్థాయిలో యువతను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం, జిల్లా కమిటీలో ఆయనకు ప్రాధాన్యత కల్పిస్తూ ఈ బాధ్యతలను అప్పగించింది. తన నియామకంపై రజినీకాంత్ రెడ్డి స్పందిస్తూ... తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,పార్టీ అధిష్టానానికి, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్సీపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# మధులత ప్రతిభకు టీడీపీ నేత యామ గురప్ప ప్రోత్సాహం

**సత్కారం , ప్రోత్సాహంతో విద్యార్థినికి ఉత్సాహం నింపిన యామ గురప్పలి**

**ఐటీ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో నూతన మార్పులు విద్యార్థులకు ఉపయోగకరంలి**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ జడ్పిటిసి యామ గురప్ప**



**శిరివెళ్ళ :(నంది పత్రిక)** సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి మండల ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని జి. మధులత ను మండలం కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నేత , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప ఘనంగా సత్కరించారు.మధులత సాధించిన విజయాన్ని టిడిపి నేత యామ గురప్ప కొనియాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడితే ఎలాంటి అవకాశాలైనా అందుబాటులోకి వస్తాయని అన్నారు. మధులత లాంటి విద్యార్థులు సమాజానికి ఆదర్శమని , ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా స్వయంగా పూలమాల వేసి , పట్టు శాలువా కప్పి , స్వీట్లు తినిపించి , రూ.10,000 చెక్కును అందించి విద్యార్థిని మధులతకు ఉత్సాహాన్ని నింపారు.అలాగే రాష్ట్రంలో విద్యా రంగంలో నారా లోకేష్ తీసుకొస్తున్న మార్పులను ప్రస్తావించారు. విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఆధునిక విద్యా విధానాల ద్వారా విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ , స్కిల్ డెవలప్‌మెంట్ , కెరీర్ గైడెన్స్ వంటి అంశాల్లో అవగాహన కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు.విద్యార్థులు లక్ష్యాన్ని ముందుగానే నిర్ణయించుకుని , క్రమశిక్షణతో చదువుకోవాలని , ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రతిభకు కొదవ లేదని , సరైన మార్గదర్శకత్వం ఉంటే దేశ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు.ఇలాంటి విజయాలను మరింత ప్రోత్సహిస్తూ , భవిష్యత్తులో కూడా ప్రతిభావంతులైన విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తానని యామ గురప్ప హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాలచంద్రుడు , పెద్ద రాజులు , సుబ్బయ్య , రామకృష్ణ , కటకం శేఖర్ , యామ కృష్ణ , గంతి పార్థుడు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రామికుల వద్దనే దేవుడు ఉన్నాడు... గోరటి వెంకన్న



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 16 ( నంది పత్రిక )** శ్రమజీవులు చేసే శ్రమలోనే దేవుడు ఉన్నాడని శ్రమకు విలువ పెరగాలని ప్రజా కవి, రచయిత ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. సీఐటీయూ రాష్ట్ర మహాసభలు సందర్భంగా నంద్యాలలో ఏర్పాటు చేసిన శ్రామికోత్సవల్లో పాల్గొనేందుకు విచ్చేసిన గోరటి వెంకన్న సూరజ్ గ్రాండ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.. రాయలసీమ లో సామజిక తత్వవేత్త వీరబ్రహ్మం, కబీర్ లాంటి వ్యక్తులు కూడా తత్వ బోధనలు చేసినప్పటికి వారు శ్రమను నమ్ముకున్నరన్నారు. నేడు భారతీయ విలువలు కొట్టుకుపోతున్నాయని పరన్న పుస్తకాల మయమవుతున్నాయన్నారు. మానవుడికి సమకూర్చ యంత్రాలను ఉత్పత్తి చేసేది కూడా మానవ శ్రమనేనన్నారు. సీఐటీయూ రాష్ట్ర మహాసభల సందర్భంగా శ్రామికోత్సవలను సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషమన్నారు.సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సివిఎస్ నరసింహారావు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం హక్కులపై ఎన్నడూ లేని విధంగా దాడి జరుగుతుందన్నారు. ఏళ్ల నుండి సాధించుకున్న హక్కులను,చట్టాలను హరిస్తునరాన్నారని విమర్శించారు. నేడు దేశంలో కార్మిక తిరుగుబాట్లు పెరుగుతున్నాయని నోయిడా లో లక్షలాది కార్మికులు రోడ్లపైకి వచ్చి గొంతేత్తుతున్నరన్నారు. ఏపీ లో కూడా కార్మిక తిరుగు బాట్లు తప్పవన్నారు.విలేకర్ల సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వర రావు, ఉపాధ్యక్షులు కందరపు మురళి, జిల్లా కార్యదర్శి ఏ. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరం గ్రామ దేవత ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు: సిరివెళ్ల సీఐ రాము

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 16 (నంది పత్రిక):** రుద్రవరం గ్రామంలో సుమారు తొమ్మిది ఏళ్ల విరామం తర్వాత అత్యంత వైభవంగా జరగనున్న గ్రామ దేవత (పెద్దమ్మ తల్లి) ఉత్సవాలకు సంబంధించి పోలీస్ మరియు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు సిరివెళ్ల సీఐ రాము తెలిపారు. గురువారం రుద్రవరంలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఐ రాము మాట్లాడుతూ కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ ఉత్సవాలకు సుమారు 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, సిరివెళ్ల, నర్సాపురం, మరియు అప్పనపల్లె మార్గాల నుండి వచ్చే వాహనాల కోసం గ్రామ వెలుపలే పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలోకి ఎటువంటి ప్రైవేట్ వాహనాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ఎంఆర్ఓ ఆఫీస్ మరియు నంద్యాల రూట్ పెట్రోల్ బంక్ వరకు అనుమతిస్తామని, అక్కడ పోలీస్ సిబ్బందితో పాటు ఆర్టీసీ సిబ్బంది కూడా విధుల్లో ఉంటారని తెలిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని, ఊరేగింపు సాగే దారిలో ఎక్కడా నీరు నిల్వ లేకుండా చూడాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నీటి సరఫరా త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అలాగే, ఉత్సవాల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖాధికారులకు సూచించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎవరికైనా అనారోగ్యం కలిగితే తక్షణమే స్పందించేలా మెడికల్ క్యాంపులు ఉండాలని, ముఖ్యంగా హార్ట్ స్ట్రోక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయం తప్పించే ప్రత్యేక ఇంజక్షన్లను అందు బాటులో ఉంచాలని వైద్య శాఖను కోరారు. గతంలో ఆళ్లగడ్డ ఇస్తేమా సమయంలో ఇటు వంటి ముందస్తు జాగ్రత్తల వల్ల ముగ్గురి ప్రాణాలు కాపాడగలిగామని ఆయన గుర్తు చేశారు. ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే తక్షణమే అరికట్టేలా ఫైర్ ఇంజన్‌ను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రతి విభాగం తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించినప్పుడే ఏ కార్యక్రమమైనా విజయవంతమవుతుంది కావున గ్రామ పెద్దలు కూడా పోలీసులకు సహక రించి, ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి" అని సీఐ పిలుపునిచ్చారు. ఈ సమావే శంలో స్థానిక పోలీసులు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# 163 ఆదర్శ పాఠశాలలలో స్టేట్ టాపర్ మధు లోహిత








**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 16:** ఇంటర్ ప్రథమ ద్వితీయ ఫలితాలకు సంబంధించి ఊహించని రీతిలో విద్యార్థినిలు తమ ప్రతిభను చాటుకున్నారు అంచనాలకు మించి వెలుపడ్డ ఫలితాలను చూసి కళాశాల అధ్యాపక బృందం ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కళాశాలలో ఉత్తమ ఫలితాలు రావడం వెనుక ఉపాధ్యాయుల కటోర శ్రమ ఎంతో ఉంది. మూడు నెలల కాలం నుండి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా క్లాసులను నిర్వహించి వారు ఉత్తమ ఫలితాలను సాధించడంలో సఫలీకృతులయ్యారు. బండి ఆత్మకూరులోని ఆదర్శ పాఠశాలలోను, జూనియర్ కళాశాలలోనూ, విద్యార్థినిలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు శ్రమించారు. ప్రత్యేకించి బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో చదువుతున్న మదులోహిత రాష్ట్రంలోని 163 ఆదర్శ పాఠశాలల్లో టాపర్గా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఆబుదుర్ రాఫీ వివరించారు. ప్రథమ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీలో విద్యార్థులు 8 మంది ఉత్తీర్ణులు అయితే 88.88 శాతం, విద్యార్థినిలు 12 పాస్ అయితే 92.30 శాతం, బైపీసీలో 11 మంది విద్యార్థులు 100 శాతం, విద్యార్థినిలు 22 మంది 81.48 శాతం, సీఈసీలో ఐదు మంది విద్యార్థులు 62.5 శాతం, విద్యార్థినీలు 14 మంది పాసైతే 82. 35 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీలో ఇద్దరు విద్యార్థులు 66.66 శాతం, బాలికలు 11 మంది 100 శాతం ఫలితాలు సాధించారు. వీరిలో వడ్ల సౌజన్య 969 మార్కులు హరిప్రియ 967 మార్కులు హాజర 915 మార్కులు సాధించారు. బైపీసీలో ముగ్గురు విద్యార్థులు 100 శాతం, 22 మంది విద్యార్థినీలు 100 శాతం ఫలితాలు సాధించారు. వీరిలో మధులోహిత రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల అన్నింటిలోనూ టాపర్గా 988 మార్కులు సాధించి ఆదర్శ పాఠశాల ప్రతిష్టను శిఖరాగ్రం లో నిలిపింది. తిరుమలేష్ 979 మార్కులు సౌజన్య 965 మార్కులు సాధించింది. సీసీలో విద్యార్థులు 10 మంది పాసైతే 90 శాతం, విద్యార్థినిలు 21 మంది పాస్ అయితే 87.5 శాతం పాస్ అవ్వగా, వీరిలో విద్యార్థినులే అత్యధిక మార్కులు సాధించారు. సాయి ప్రియ 932 మార్పులు, 849 మార్కులు హుస్సేనమ్మ 848 మార్కులను సాధించారు. కళాశాలలో స్టేట్ టాపర్గా నిలిచిన మదులోహితను ప్రిన్సిపాల్ ఆబు దురు రాఫీ తో పాటు కళాశాల బృందం ప్రశంసించడంతోపాటు అభినందనలతో ముంచెత్తారు. మదులోహిత సాధించిన విజయం పట్ల కళాశాల బృందం ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇదే కళాశాలలో రెండు సంవత్సరాల క్రితం సుమలత అనే విద్యార్థిని ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీలో 972 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలిచింది అప్పటి నంద్యాల జిల్లా కలెక్టర్ మంజీర్ జిలాని సుమలతకు ప్రభుత్వం తరఫున 50 వేల రూపాయల నజరానాను ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆబుదూర్ రాఫీ ని కలెక్టర్ మంజీర్ జిలాని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆదర్శ పాఠశాలలు చేరే విద్యార్థులకు ఇలాంటి అడ్మిషన్ ఫీజులు ఉండమని, ఒక ఆన్లైన్ లో మాత్రమే నమోదు చేసుకుంటే సరిపోతుంది అని కళాశాలలో చేరే విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. బండి ఆత్మకూర్ ప్రభుత్వ కళాశాలలోనూ విద్యార్థినులే అత్యధిక మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో సునయన 900 మార్కులు సాధించారు. బైపీసీలో ఎస్ యాస్మిన్ బేగం 93 మార్కులు సీఈసీ లో మాధవి 893 మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో భారతీ 394 మార్కులు బైపిసి లో ఏ లక్ష్మీప్రసన్న 397 మార్కులు, సీఈసీలో చంద్రకాంత్ 350 మార్కులు సాధించారు. కస్తూరిబా పాఠశాలలోనూ విద్యార్థినులు పరీక్షా ఫలితాలలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 94 శాతం, ద్వితీయ సంవత్సరంలో 73% ఉత్తీర్ణతను సాధించారు. ప్రథమ ద్వితీయ ఇంటర్ ఫలితాలు ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల, కస్తూరిబా పాఠశాలల అధ్యాపక బృందాన్ని గట్టెక్కించేలా చేశాయి.

# 33 శాతం రిజర్వేషన్లతో మహిళా బిల్లును ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్న కార్యక్రమంలో పాల్గొన్న కమ్మరి పార్వతమ్మ

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** మహిళా బిల్లుకు మద్దతుగా మంత్రి సవితమ్మ నేతృత్వంలో ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ మరియు ఏపీ మహిళా ప్రతినిధుల సందడి నేడు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో 33 శాతం రిజర్వేషన్లతో మహిళా బిల్లును ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్న కేంద్ర ప్రభుత్వ భారత ప్రజాస్వామ్యంలో సువర్ణాక్షరాలతో నిలిచిపోనుంది ఈరోజు పార్లమెంట్ లో మహిళా బిల్లుపై జరిగే చర్చను వీక్షించనున్న మంత్రి సవితమ్మ నేతృత్వంలో ఏపీ మహిళా ప్రతినిధులు మంత్రి సవితతో పాటు మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి సహా పలువురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు..న్యూఢిల్లీ వచ్చిన మంత్రులు సవిత, అనిత, సంధ్యారాణి సహా ఇతర మహిళా ఎమ్మెల్యేలకు గురువారం ఉదయం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అతిథ్యమిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మరియు పలు కార్పొరేషన్ చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### డాక్టర్ జి.రాజేష్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారి పల్లె



**బద్వేల్, ఏప్రిల్ 16 (నంది పత్రిక ):**బద్వేల్ మండలము తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వనంపుల సచివాలయం పరిధిలోని నంది పల్లె నందు 16/4/2026 చంద్రన్న చికిత్స కార్యక్రమంలో డాక్టర్ జి. రాజేష్ కుమార్ పాల్గొని వడదెబ్బను గురించి ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ రైతులు,ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రతి అంగన్వాడి సెంటర్ విలేజ్ హెల్త్ క్లినిక్ నందు ఆశా కార్యకర్తల వద్ద ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఓ.ఆర్ యస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది ప్రజలందరూ కూడా ఈ గమనించి ఉదయంనే బయటి పనులన్నీ ముగించుకొని 10 గంటలకు అంతా ఇంటికి చేరవలనని వడదెబ్బకు గురికాకుండా చూసుకుంటారని ప్రజలకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియువి.జనార్ధన్ రావు హెల్త్ అసిస్టెంట్ సంయుక్తంగా పాల్గొని వడదెబ్బ పైన ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల యొక్క ప్రాముఖ్యతను గురించి వడ దెబ్బకు తీసుకొనవలసిన జాగ్రత్తలను గురించి అవగాహన కల్పించడమైనది. అనంతరము ప్రజలకు వడదెబ్బ యొక్క పాంప్లెట్స్, ఓ ఆర్ ఎస్ పంపిణీ చేయడం అయినది అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు తల్లులు, వృద్ధులు వేసవి కాలములో చాలా జాగ్రత్తగా ఉండి తమరి ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని వడదెబ్బకు గురికాకుండా చూసుకుంటారని తెలియజేయడమైనది. తీవ్రమైనటువంటి నీరసము అతి దాహము ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు తొందర్లో 108 వాహనం ఉపయోగించుకొని వచ్చి వైద్యం చేపించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదనిపేర్కొనడమైనది ఈ కార్యక్రమంలో విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జోష్ణ ఏఎన్ఎం పి నాగమ్మ రాములమ్మ ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, రుక్మిణమ్మ మరియు 104 సిబ్బంది పాల్గొనడం అయినది.

## బద్వేల్‌లో మహిళల రక్షణపై మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సుప్రజ సందేశం




**బద్వేల్ ఏప్రిల్ 16 (నంది పత్రిక ):** వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ పట్టణంలోని ఎస్‌బీవీఆర్ ఆడిటోరియంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లల భద్రతపై “కమ్యూనిటీ పోలీసింగ్” కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.మహిళలు మరియు విద్యార్థులకు భద్రతపై అవగాహన కల్పించేందుకు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్, సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో “నారీ శక్తి యాప్” వినియోగం, సోషల్ మీడియా జాగ్రత్తలు వంటి అంశాలపై సూచనలు చేశారు. అత్యవసర సమయంలో ఒక క్లిక్‌తోనే పోలీసులకు సమాచారం చేరే ఈ యాప్ ప్రతి మహిళ ఫోన్‌లో ఉండాలని అధికారులు వివరించారు.నేరాలను అరికట్టడం కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని, అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కొండారెడ్డి, అట్లూరు ఎస్ఐ నాగకీర్తన, రూరల్ సీఐ కృష్ణయ్య, ఇన్స్పెక్టర్ ఎల్లం రాజు తదితర పోలీసు సిబ్బంది, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచి సమాజాన్ని మరింత సురక్షితంగా మార్చుతాయని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

## పోరుమామిళ్లకు గర్వకారణం బొల్లు రామమోహన్‌కు జాతీయ వాగ్దేవి పురస్కారం



**పోరుమామిళ్ల ఏప్రిల్ 16 (నంది పత్రిక ):**వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన బొల్లు రామమోహన్‌కు ప్రతిష్టాత్మకమైన కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారం లభించింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలుగు భాష చైతన్య సమితి, సర్వేజనా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు గారి జయంతి వేడుకలు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆచార్య పద్మశ్రీ కొలక నూరి ఇనాక్, వెంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్, జాతీయ తెలుగు పరిషత్ అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్, మాజీ ఐఏఎస్ బి. జనార్దన్ రెడ్డి, ప్రముఖ దూరదర్శన్ యాంకర్ శ్రీమతి పురాణం విజయదుర్గ, సినీ దర్శకులు తుమ్మలపల్లి రామ సత్యనారాయణ చేతుల మీదుగా బొల్లు రామమోహన్‌కు ఈ పురస్కారం ప్రదానం చేశారు. తెలుగు భాషా సాహిత్య రంగంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ గౌరవం లభించడం గర్వకారణమని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన వ్యక్తి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం విశేషమని పలువురు అభినందనలు తెలిపారు.

## మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్య .. కారణం ఏమిటంటే..?

హైదరాబాద్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కన్నతండ్రి మరణాన్ని జీర్ణించుకోలేని ఓ కుమార్తె, తీవ్ర మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుంది. ఈ హృదయ విదారక ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న జరిగింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన పి. జ్ఞానశ్రీ (21), మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. స్థానికంగా ఓ మహిళల హాస్టల్‌లో ఉంటోంది. గత నెల 31న ఆమె తండ్రి చెన్నకేశవులు మరణించడంతో, జ్ఞానశ్రీ సొంతూరుకు వెళ్లి అంత్యక్రియలు పూర్తిచేసింది.

## పోరుమామిళ్లలో జనగణన-2027 శిక్షణ పూర్తి సిబ్బందికి మార్గదర్శకాలు



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 16 (నంది పత్రిక):** జనగణన-2027లో భాగంగా హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ ( హెచ్ ఎల్ ఓ) నిర్వహణకు పోరుమామిళ్ల మండలంలో నియమించబడిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ దుదయ భాస్కర్ రాజు ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.పోరుమామిళ్లలోని శ్రీశక్తి భవన్‌లో మూడు దశల్లో నిర్వహించిన ఈ శిక్షణలో సిబ్బందికి హౌస్ లిస్టింగ్ విధానం, డేటా సేకరణ పద్ధతులు, ప్రభుత్వ మార్గదర్శకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఫీల్డ్ ట్రైనర్లుగా బద్వేల్ జెడ్పిహెచ్ఎస్‌కు చెందిన ఎద్దు జకరయ్య, బి.కొడూరు ఎంపిపిఎస్‌కు చెందిన ఈరి ఆనందం శిక్షణ అందించారు.ఏప్రిల్ 16 నుంచి 25 వరకు మూడు బ్యాచ్‌లుగా జరిగిన ఈ శిక్షణలో నియమితులైన సిబ్బంది పాల్గొని శిక్షణ పొందారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని సూచించారు. జిల్లా పరిపాలన నుంచి జారీ అయ్యే మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ విధులను నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉదయ భాస్కర్ రాజు, ఎంపీడీఓ ఉపేంద్ర రెడ్డి, ఏఎస్ఓ సద్దాం హుస్సేన్, ఫీల్డ్ ట్రైనర్లు జకరయ్య, ఆనందం మరియు 45 మంది ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## సెన్సస్ 2027 స్వీయగణనన ద్వారా ప్రజలందరూ ఐడ నమోదు చేసుకోండి - తహసీల్దార్ పీర్ మున్ని



**బద్వేల్, ఏప్రిల్ 16 (నంది పత్రిక):**భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుచున్న సెన్సస్-2027కు సంబం ధించి బద్వేల్ మండలం ప్రజలందరికి తెలియజేయడమేమనగా 16.04.2026 వ తేది నుండి 30.04.2026 వ తేది వరకు స్వీయ గణన (సెల్ఫ్ - ఎన్యూమరేషన్) చేప ట్టడం జరుగుతుందని, అనగా ప్రజలే నేరుగా వారి యొక్క కుటుంబ సభ్యుల మరియు గృహవసతుల వివరాలను నమోదు చేసుకొనవచ్చును, దానికి సంబంధించి ఎస్ ఈ. సెన్సస్.గౌవ్. ఇన్, వెబ్ సైట్ నందు మీరే స్వయముగా నమోదు చేసుకొని దానికి సంబధించిన స్వీయగణన గుర్తింపు నెంబరును సెన్సస్ గణన అధికారులు మీ ఇంటి వద్దకు వచ్చిన పుడు స్వీయగణన (సెల్ఫ్ - ఎన్యూమరేషన్ ఐడి) గుర్తింపు నెంబరును వారికి తెలియజేసిన ఎడల సంబంధిత ఎన్యుమరేటర్లు వాటిని పరిశీలించి మీ యొక్క వివరాలను పూర్తి చేయగలరు. కావున అవకా శమును తప్పనిసరిగా ప్రజలందరు వినియోగించు కోవాలని తహసీల్దారు పీర్ మున్ని తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 16 (నంది పత్రిక):**ఇంటర్ పరీక్ష ఫలితాల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించినట్లు ప్రిన్సిపల్ బాల వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ విభాగంలో లక్ష్మీ దశర్న470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి తాలూకా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది అన్నారు. మరో 45 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించి వారి ప్రతిభను చాటారన్నారు. జూనియర్ బైపీసి విభాగంలో భానుప్రియ 455 మార్కులకు గానూ 450 మార్కులు సాధించింది కళాశాల మొదటి స్థానం సాధించింది అన్నారు. ఇక సీనియర్ ఎంపీసీ విభాగంలో జి పవిత్ర 1000 మార్కులకు గానూ 990 మార్కులు సాధించింది తాలూకాలో మొదటి స్థానం సాధించింది అన్నారు. ఆమెతో పాటు మరో 8 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ బైపీసి విభాగంలో ఓ అంజలి 1000 మార్కులకు గానూ 976 చక్కటి ఫలితాలు సాధించి జిల్లాలో అగ్రగామిగా నిలిచినట్లు పేర్కొన్నారు. తమ కళశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గుర్రపు పుల్లపునాయుడు, పివి మోహన్ రెడ్డి, రమణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బి.కోడూరు సమీపంలో ఘోర ప్రమాదండ ఆసుపత్రికి తరలించే సమయంలో మహిళ మృతి

**బి కోడూరు ఏప్రిల్ 16 (నంది పత్రిక ):**వైయస్సార్ కడప జిల్లా బి.కోడూరు మండలం మున్నెల్లి రాజుపాలెం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామానికి చెందిన కూలీలు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారిని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలిస్తుండగా 50 ఏళ్ల జస్నితమ్మ మృతి చెందారు. ఈ ప్రమాదంలో మిగతా ప్రయాణికులు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## నీటి కొరత నివారణకు చర్యలు తీసుకోండి

### జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు అబ్రహం



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 16:** వేసవిలో జిల్లాలో తాగునీటి తలెత్తకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్రహం అధికారులకు విజ్ఞప్తి చేశారు. వేసవి కావడంతో గ్రామాలలో భూగర్భ జలాలు ఇంకిపోయి తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని, ఈ విషయంలో అధికారులు సత్వరం స్పందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడుతూ ఉందని పేర్కొన్నారు. పైపుల లీకేజీ కారణంగా, భూగర్భ జలాలు ఇంకిపోవడంతో గ్రామంలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతూ ఉందని పేర్కొన్నారు. గతంలో బండి ఆత్మకూరు సమ్మర్ స్టోరీ ట్యాంక్ నుండి కొత్తపల్లి మీదుగా ఏ కోడూరు గ్రామానికి పైపులైన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతూ ఉండేదని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలు కారణంగా ఈ పైపులను ద్వారా నీరు గ్రామానికి రావడం లేదన్నారు. ప్రస్తుతం నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం జరుగుతున్న కారణంగా ఈ ప్రాంతంలో కొత్తపల్లి నుండి గ్రామానికి ఉన్న పైపులైన్లు రోడ్డు అడుగు భాగాన ఉన్నాయని పేర్కొన్నారు. ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం పనులు జరిగితే పైపులైన్లు ధ్వంసం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తించి, పైపులైను ఇతర ప్రాంతం ద్వారా ఏ కోడూరు గ్రామానికి వచ్చేలా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాయత్రీ కి వినతిపత్రం అందజేశామని అబ్రహం పేర్కొన్నారు.

## సర్వేలను సకాలంలో పూర్తిచేయాలి

### - సచివాలయాల డీప్యూటీ ఎంపీడీఓ కె.పీ.ఆర్.శర్మ



**కొత్తపల్లి - నందిపత్రిక :** సచివాలయ సిబ్బంది ప్రభుత్వ నిర్వహించే ప్రతి సర్వేను సకాలంలో పూర్తి చేయాలని సచివాలయాల డీప్యూటీ ఎంపీడీఓ కె.పీ.ఆర్.శర్మ సూచించారు. గురువారం మండలంలోని ఎదురుపాడు గ్రామ సచివాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖచ్చితమైన సంక్షేమ పథకాల పంపిణీ కోసం ఏకీకృత కుటుంబ సర్వే, సామాజిక-ఆర్థిక సర్వే, ల్యాండ్ సర్వే, సమగ్ర కుటుంబ జనగణన సర్వే, ఇతర సర్వేలను పక్కాగా నిర్వహించాలన్నారు. అంతకు మునుపు సిబ్బంది హాజరు రిజిస్టర్, క్యాజ్వల్ లీవ్స్ రిజిస్టర్, అకౌంట్, మూమెంట్, విజిటింగ్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. సిబ్బంది ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పకుండా వేయాలని సూచించారు

## రీ సర్వేకు రైతులు సహాకరించాలి

### - తహాసీల్దార్ ఉమారాణి




**కొత్తపల్లి - నంది పత్రిక:** రైతులు వారి భూముల రీ సర్వేకు అధికారులకు సహాకరించాలని తహాసీల్దార్ ఉమారాణి సూచించారు. గురువారం మండల పరిధిలోని గోకవరం గ్రామంలో రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుంచి గ్రామానికి చెందిన పొలాలను అధికారులు సర్వే చేస్తారన్నారు. రైతులు వారికి చెందిన భూమి వద్ద ఉండీ కొలతల్లో తేడాలు రాకుండా చూసుకొని రైతులకు సహాకరించాలన్నారు. గ్రామంలో మొత్తం 3500 ఎకరాల్లో రీ సర్వే నిర్వహిస్తామన్నారు. ఇందుకు చెందిన నోటీసులను రైతులకు గ్రామంలో నేటి నుంచి పంపణి చేస్తామన్నారు. రైతుల భూముల సమస్యకు చెక్ పెట్టేందుకే ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తునందు ఎటువంటి భూ సమస్యలు తలెత్తకుండా ఈ సర్వే ద్వారా ఖచ్చితమైన కొలతలు వేయబడుతుందన్నారు. ఆనంతరం భూ సర్వే పై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రీ సర్వే డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, వీఆర్వో శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి నివాసంలో జనగణన-2027 శిక్షణ ప్రారంభం



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 16 (నంది పత్రిక):** జనగణన-2027లో భాగంగా నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ (హూూ) శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి నివాసంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ రెడ్డి, వీఆర్వో ఓబయ్యతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ డేటా సేకరణ చేపట్టాలని తెలిపారు. జనగణన శిక్షణ కార్యక్రమం మండలంలో దశలవారీగా కొనసాగనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# దక్షిణ కాశీ - మధ్య కైలాసం : పుష్పగిరి క్షేత్ర వైభవం..

**పోరుమామిళ్ల, ఏప్రిల్ 16 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ఆర్ కడప జిల్లాలో, కడప పట్టణానికి సుమారు 14 కిలోమీటర్ల దూరంలో పినాకిని (పెన్నా) నదీ తీరాన వెలసిన పరమ పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరి. ఒకప్పుడు 108 ఆలయాలతో, నిత్య ధూపదీప నైవేద్యాలతో, సంగీత సాహిత్య కళా కేంద్రంగా విరాజిల్లిన ఈ ప్రాంతం నేడు తన ప్రాచీన శిల్పకళా వైభవంతో 'ఆంధ్ర హంపి'గా విరాజిల్లుతోంది.

**పంచనది సంగమం - మధ్య కైలాసం** ఈ క్షేత్రం సమీపంలో పినాకిని,పాపాగ్ని, కుముద్వతి, వల్కల, మాండవి అనే ఉపనదులు పెన్నా నదిలో కలుస్తాయి. అందుకే దీనిని పంచ నదీ సంగమని పిలుస్తారు. ఉత్తర కైలాసమైన వారణాసికి, దక్షిణ కైలాసమైన చిదంబరానికి మధ్యలో ఉండటం వల్ల దీనికి 'మధ్య కైలాసమని' పేరు వచ్చింది. వైష్ణవులు దీనిని 'మధ్య అహోబిలమని' కొలుస్తారు. బ్రహ్మాండ పురాణంలో శ్రీశైలం, ఉజ్జయిని వంటి దివ్య క్షేత్రాలతో సమానంగా పుష్పగిరిని పేర్కొనడం దీని విశిష్టతకు నిదర్శనం.

**పుష్పగిరి: పేరు వెనుక పురాణ గాథలు** పుష్పగిరి అనే పేరు రావడం వెనుక ఆసక్తికరమైన కథలు ప్రచారంలో ఉన్నాయి: అమృత కలశం - హనుమంతుని కొండ: గరుత్మంతుడు స్వర్గం నుండి అమృత కలశాన్ని తెస్తున్నప్పుడు ఇంద్రుడు అడ్డుకున్నాడు. ఆ పోరాటంలో కొన్ని అమృతపు చుక్కలు పినాకిని నదిలో పడ్డాయి. ఆ నీటిని తాగిన వారు యవ్వనవంతులుగా మారుతుండటంతో, సృష్టి క్రమానికి భంగం కలుగుతుందని నారద మహర్షి త్రిమూర్తులకు విన్నవించాడు. వాయుదేవుడు ఆ అమృత గుండాన్ని రాళ్లతో పూడ్చాలని ప్రయత్నించి విఫలం కాగా, చివరికి హనుమంతుడు ఒక పెద్ద కొండను తెచ్చి దానిపై వేశాడు. ఆ కొండ నీటిపై పుష్పంలా తేలడంతో, శివకేశవులు తమ పాదాలతో దానిని అదిమి పట్టి ఉంచారు. అలా ఆ ప్రాంతానికి 'పుష్పగిరి' అనే పేరు స్థిరపడింది. శ్రీరాముని పుష్పార్చన: రావణ సంహారం కోసం వెళ్తున్న శ్రీరాముడు ఇక్కడ వైద్యనాథ స్వామిని పూజించి, ఆ పూజా పుష్పాలను పెన్నా నదిలో విడిచాడు. ఆ పువ్వులన్నీ కలిసి ఒక గిరి (కొండ) వలె ఏర్పడింది. దీంతో దీనికి పుష్పగిరి అని పిలుస్తారని మరొక కథనం.

**శిల్పకళా వైభవం - చారిత్రక నేపథ్యం**

పుష్పగిరి చరిత్ర శక సంవత్సరం 3వ శతాబ్దం నుంచే ప్రారంభమైనట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఇక్ష్వాకులు, పల్లవులు, చోళులు, రాష్ట్రకూటులు , విజయనగర రాజులు ఈ క్షేత్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చారిత్రక కథనం. ఇక్కడి ఆలయాలపై ఉన్న అద్భుతమైన శిల్పకళా నైపుణ్యం పర్యాటకులను అబ్బురపరుస్తుంది. ప్రముఖంగా

త్రికూటేశ్వర, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాల్లోని శిల్పాలు శిల్పుల ప్రతిభకు మచ్చుతునకలు.

శ్రీ శంకరాచార్య పీఠం

ఆంధ్రప్రదేశ్‌లోని ఏకైక

శ్రీ శంకరాచార్య పీఠం ఇక్కడే ఉండటం విశేషం. ఆదిశంకరాచార్యులు స్వయంగా ఇక్కడ చంద్రమౌళీశ్వర లింగాన్ని పూజించారని, విద్యారణ్య స్వామి శ్రీచక్రాన్ని స్థాపించారని చెబుతారు. ఈ పీఠాధిపతులు నిరంతరం పర్యటిస్తూ ధర్మ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం ఇక్కడి ప్రత్యేక సంప్రదాయం.

అస్థికలు మల్లెలుగా మారిన వేళ.....

ఒక బ్రాహ్మణ కుమారుడు తన తండ్రి అస్థికలను కాశీలో కలపడానికి వెళ్తూ మార్గమధ్యంలో పుష్పగిరిలో ఆగారు. ఆయన స్నానం చేసి తరువాత వచ్చి చూడగా, అస్థికలు మల్లెపూలుగా మారి కనిపించాయి. ఈ క్షేత్ర మహిమను గుర్తించిన ఆయన ఆ పూలను అక్కడే నదిలో విడిచిపెట్టినట్లు పూర్వీకులు కథలుగా చెబుతారు. నేటికీ ఇక్కడ అస్థికలు నిమజ్జనం చేయడం ఎంతో పుణ్యప్రదమని భక్తుల నమ్మకం.

**దర్శనీయ ఆలయాలు** పుష్పగిరిలో పినాకిని నదికి ఇరువైపులా అనేక ఆలయాలు ఉన్నాయి: నదికి ఎడమవైపు ( కొండపై): శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, లక్ష్మీదేవి, సంతాన మల్లేశ్వర, సాక్షి మల్లేశ్వర, ఆంజనేయ స్వామి ,రుద్రపాద ఆలయాలు.

నదికి కుడివైపు (గ్రామంలో): వైద్యనాథ స్వామి, కామాక్షి దేవి, శ్రీ చక్రం, భీమ లింగేశ్వర, త్రికుటేశ్వర మరియు కమలేశ్వర ఆలయాలు.

ఉత్సవాలు - రవాణా సౌకర్యాలు

ప్రతి ఏటా చైత్ర బహుళ త్రయోదశి నుండి వైశాఖ శుద్ధ సప్తమి వరకు వైద్యనాథేశ్వర స్వామికి, లక్ష్మీ చెన్నకేశవ స్వామికి వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ ఏడాది ఏప్రిల్ 15 నుంచి 24 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 22వ తేదీ రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది.

ఎలా చేరుకోవాలి?

హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు వంటి నగరాల నుండి వచ్చే వారు కడప రైల్వే స్టేషన్ లేదా బస్సు నిల్దానానికి చేరుకుని, అక్కడి నుండి ఆటోలు లేదా బస్సుల ద్వారా 14 కి.మీ దూరంలో ఉన్న పుష్పగిరిని సులభంగా చేరుకోవచ్చు.



రచన:

**బొల్లు రామమోహన్,**
**పోరుమామిళ్ల , వైయస్సార్**
**కడప జిల్లా.**

## అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన



**బనగానపల్లె, ఏప్రిల్ 16నందిపత్రిక** అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు బనగానపల్లె పట్టణంలో అగ్ని ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కే సత్యం మాట్లాడుతూ పట్టణంలోని నివాస ప్రాంతాలు, అపార్ట్‌మెంట్లు, పెండగంటి నగర్, ఎస్బీఐ కాలనీ, స్లమ్ ఏరియాస్‌లలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ సిబ్బంది గృహాల్లో గ్యాస్ సిలిండర్ల వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అనుసరించాల్సిన భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి అంశాలను కాలనీ వాసులు ప్రజలకు వివరించారు. అదనంగా, ప్రమాదాలను ముందస్తుగా నివారించేందుకు పాటించాల్సిన సూచనలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ద్వారా ప్రాణ , ఆస్తి నష్టాలను తగ్గించడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు . ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రాధికారి కె. సత్యం, లీడింగ్ ఫైర్ మెన్ కె. శ్రీనివాసులు, డ్రైవర్ ఆపరేటర్ గండికోట రామకృష్ణ, ఫైర్ మెన్ కాశీశ్వరుడు, వెంకటేశ్వర్లు, ఇమామ్ ఖాసిం, బాలరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మన మిత్ర యాప్ ద్వారా వాట్సప్ గవర్నెన్స్ సేవలను పెంచాలి

### సెన్సస్ కు సంబంధించి స్వీయ గణన చేయించండి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో...** మన మిత్ర యాప్ ద్వారా జిల్లాలో ప్రజల్లో వాట్సప్ గవర్నెన్స్ సేవలను పెంచాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో మన మిత్ర యాప్ ద్వారా పౌర సేవల వినియోగం, స్వీయ గణన పై కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందచేస్తున్న వివిధ పౌర సేవలు మన మిత్ర యాప్ ద్వారా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిటిజన్స్ కు శిక్షణ ఇవ్వడంలో వెనుకబడి ఉన్నామని, ఇందులో పురోగతి చూపాలని కలెక్టర్ ఆదేశించారు. కొన్ని సెక్రటేరియట్ లు ఇంకా స్టార్ట్ చేయలేదని, పురోగతి చూపకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సెన్సస్ కు సంబంధించి స్వీయ గణన చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి హామీ కూలీలు, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులతో ఆయా శాఖల అధికారులు స్వీయ గణన చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జడ్పీ డిప్యూటీ సీఈవో, కర్నూలు నగర కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టపరమైన రక్షణలపై అవగాహన కలిగి ఉండాలి ఏఎస్పీ జావళి అల్ఫోన్సా




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 16,నంది పత్రిక** మహిళలు చట్టపరమైన రక్షణలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ఏఎస్పీ జావళి అల్ఫోన్సా తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రజ్ఞ కళాశాలలో మహిళలకు శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎస్పీ జావళి, జిల్లా శక్తి టీమ్ ఇన్‌చార్జ్ గౌతమి హాజరయి మాట్లాడుతూ మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, శక్తి యాప్ వంటి పోలీస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, చట్టాలు గురించి వివరించారు. అలాగే మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఏదైనా వేధింపులు ఎదురైతే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థినులు తమ వ్యక్తిగత భద్రతపై జాగ్రత్తలు పాటిస్తూ, సమాజంలో జరిగే అన్యాయాలపై స్పందించాలనీ వారు తెలిపారు. ఎస్సై నగీనా పాల్గొన్నారు.

## బేతంచెర్ల కొత్త బస్టాండ్ ప్రాంతంలో కుక్కల హల్ చల్.

### గుంపులతో విచ్చలవిడిగా కుక్కల సంచారం.

### కుక్క కాటుకు పదే పదే గురి అవుతున్న చిన్న పిల్లలు!





**బేతంచెర్ల ఏప్రిల్ 16 (నందిపత్రిక )** బేతంచెర్ల నగర పంచాయతీ కమీషనర్ డి. హరిప్రసాద్ కు, కుక్కల దాడినుండి చిన్న పిల్లలను కాపాడండి అని బేతంచెర్ల టౌన్ ప్రజలు అనేక సార్లు కమషనర్ కు సవినయంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. వీధి కుక్కలను నిర్మానుష్యమైన ప్రాంతాలకు తరలించేలా తక్షణ చర్యలు తీసుకోవాలి. కొత్త బస్టాండ్ ప్రాంతంలో, హనుమాన్ నగర్, సంజీవ నగర్ లతోపాటు, వీధి కుక్కలు అడ్డు,అదుపు లేకుండా హల్ చల్ చేస్తూ, విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో చిన్న పిల్లలు ఎక్కువగా కుక్కకాటు బారినపడుతూ వారంతా తీవ్ర ఆందోళనకు గురవ్వుతున్నారు. ముఖ్యంగా రెండు రోజుల క్రితం కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఒక అమ్మాయి కుక్క కాటుకు గురి అవ్వడంతో ఆ ప్రాంత వాసులు కుక్కల దాటికి బేంబేలేత్తి పోతున్నారు. అనే మాట అక్షర సత్యం. అసలే కుక్కకాటు వల్ల, పదుల సంఖ్యలో పుర వీదుల వెంట సంచరిస్తున్నా, కుక్కల మూలాన ఒక్కొక్కసారి కుక్కలు కరిచిన గాయాల వల్ల, వారికి ప్రాణహాని సైతం ఉంటుంది. సంజీవ్ నగర్ లో కొన్ని నెలల క్రిందట 4 సంవత్సరాల బాబుని కొరికి చంపేశాయి. దుర్గా పేట, సంజీవనగర్ హనుమాన్ నగర్ లో కూడా పదేపదే కుక్కల కాటుకు గురి కావడం, బేతంచెర్ల నగర పంచాయతీ కమీషనర్ కు పట్టణ ప్రజలు సవినయ విజ్ఞప్తి చేయడం ఏమంటే,తక్షణమే ఓ యుద్ధ ప్రాతిపదికన ఈ కుక్కలను నిర్మానుశ్య ప్రాంతాలకు తరలించి, బేతంచెర్ల నగర వాసులకు, ఈ కుక్కల బెడద నుంచి ఉపశమనం కలిగించాల్సిన బాధ్యత కమిషనర్ భుజస్కంధాలపై ఎంతైనా వుంది, అని ప్రజలు వాపోతున్నారు.. ఏది ఏమైన పట్టణ ప్రజలు సైతం ఈ కుక్కల నియంత్రణ,ఏరిపారే విషయంలో కేవలం ఒక్క నగర పంచాయితీ వారిదే కాకుండా, చిన్నపిల్లల తల్లిదండ్రులు సైతం చిన్న పిల్లలను ఇంటి నుండి ఒంటరిగా బయటకు పంపకుండా,వారి వెంట ఎవరో ఒకరు ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే దాని కన్నా,ముందు జాగ్రత్తగా కుక్కల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వీదుల్లో విచ్చలవిడిగా సంచరిస్తూన్న కుక్కలను బొత్తిగా పట్టించుకోకుండా వాటిని గాలికి వదిలేస్తే చిన్న పిల్లల రక్షణ అనేది ఓ గగన కుసుమంగా మారడం తథ్యం. ఏమైనా ' అలస్యం అమృతం విషం ' అనే నానుడిని మన పెద్దలు తరచుగా ఉచ్చరిస్తూ వుంటారుకదా! ఆ తరహాలో బేతంచెర్ల నగర పంచాయతీ కమీషనర్ కు పట్టణ ప్రజల విజ్ఞప్తిని ఓ మానవతా హృదయంతో అలోచించి సత్వరమే చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఈ కుక్కల సమూహాన్ని ఏరిపారేసేలా,జల్లెడ పట్టేలా చేసి, వాటి నుండి పట్టణ ప్రజలకు చాలా పూర్తి స్థాయిలో ఉపశమనం కలిగేటట్లు చేస్తే నగర వాసులు ఎంతో హర్షిస్తారు. కుక్కలు బాబోయ్ కుక్కలు! అదమరిస్తే మన విలువైన ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోవడం తథ్యం! తస్మాత్ జాగ్రత్త. అంటున్నారు బేతంచెర్ల నగర వాసులు.

## శ్రీశైలం దేవస్థానంలోపరోక్షసేవగా బయలువీరభద్రస్వామివారి విశేషపూజ



**శ్రీశైలం ఏప్రిల్ 16(నంది పత్రిక)** సాయంత్రానికి అమావాస్య ఘడియలు రావడంతో శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామి వారికి దేవస్థానం విశేషపూజలను నిర్వహిస్తున్నది. ఈ సాయంకాలం పూజాదికాలు నిర్వహించబడుతాయి ప్రతీ మంగళవారం, అమావాస్యరోజులలో ఈ విశేషార్చనను జరిపించడం జరుగుతోంది. కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం కల్పించబడింది. ఈ రోజు పరోక్షసేవ ద్వారా 31 మంది భక్తులు ఈ విశేషపూజలను జరిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా కర్ణాటక, తమిళనాడు, న్యూఢిల్లీ, కేరళ, తదితర ప్రదేశాల నుండి కూడా భక్తులు ఈ పూజలను జరిపించుకుంటున్నారు. కాగా ఈ పూజాదికాల కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుంది. ఈ స్వామి ఆరాధన వలన గ్రహదోషాలు నివారించబడుతాయని, అరిష్టాలన్నీ తొలగి పోతాయని, ఎంతటి క్లిష్ట సమస్యలైనా పరిష్కరించబడతాయని, ప్రమాదాలు నివారించబడతాయని, సర్వకార్యానుకూలత లభిస్తుందని, అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొంటున్నారు. కాగా ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించబడుతుంది. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 / లను సంప్రదించవచ్చును



## ఎకో టూరిజం అభివృద్ధికి సీఎస్ఆర్ నిధుల వినియోగం

### అటవీ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 16(నంది పత్రిక):-** జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అటవీ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా ఎస్పీ సునీల్ షెరాణ్, ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా, ఆత్మకూరు డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అపావు, డీఎఫ్ఓ నాగమునీశ్వరి, డిఆర్ఓ రామునాయక్, సర్వే ఏడీ శ్రీరామ్ మోహన్, డీఎంజీవో వేణుగోపాల్, దేవాదాయ శాఖ అధికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను వినియోగించుకోవాలన్నారు. దీనివల్ల పర్యాటకుల రాక పెరిగి, వారికి ఆహ్లాదకర వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ఈ దిశగా తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశించారు. కృష్ణనందిలో నిర్వహించిన జాయింట్ ఇన్స్పెక్షన్ అనంతరం కొంత ప్రాంతాన్ని అటవీ భూమిగా గుర్తించినట్లు పేర్కొంటూ, అక్కడ ఉన్న విద్యుత్ కనెక్షన్లను తొలగించి సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. బ్యాంబూ ప్రాజెక్ట్ అమలుకు హార్టికల్చర్ శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన సహకారం పొందాలని తెలిపారు. బనగానపల్లె మండలం గులాంఅలీబాద్‌లో ఫారెస్ట్ యాక్ట్ సెక్షన్ 16 కింద డీకేటీ రద్దు మరియు ఆక్రమణలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పచ్చర్ల ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి ఇబ్బంది లేకపోయినా, గ్రామ పంచాయతీ చెత్త పారవేత సమస్యపై జిల్లా పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వనరసింహ స్వామి దేవాలయం అభివృద్ధికి అవసరమైన పాత గెజిట్ ప్రతులను సమర్పించాలని దేవాదాయ శాఖ అధికారిని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల్లో అటవీ భూముల వివరాలపై ముగ్గురు డీఎఫ్ఓలు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆత్మకూరు పరిధిలో రిజర్వ్ ఫారెస్ట్‌గా వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే శ్రీశైలం దేవస్థానం నుంచి రావాల్సిన నిధులను త్వరితగతిన మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ చెక్‌పోస్టులను పోలీస్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేసి భద్రతను మెరుగుపరచాలని, లోతైన అటవీ ప్రాంతాలకు వెళ్లే సందర్భాల్లో సమాచారం పంచుకునే వ్యవస్థను బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాణ్ మాట్లాడుతూ, శ్రీశైలం ముఖద్వారం నుంచి సాక్షి గణపతి ఆలయం వరకు అధిక రద్దీ ఉన్న నేపథ్యంలో రహదారులను వెడల్పు చేయడం, సాక్షి గణపతి ఆలయం వద్ద పార్కింగ్ సౌకర్యాలను విస్తరించడంపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన ఆర్జెడి

**బనగానపల్లె ఏప్రిల్ 16నందిపత్రిక** కడప ప్రాంతీయ ఉన్నత విద్యా సంయుక్త సంచాలకులు డా. కె. జ్ఞానేశ్వర్ గురువారం బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల రికార్డులను సమగ్రంగా పరిశీలించి, పీఎం-ఉషా పథకం కింద జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. అదేవిదంగా బోధన, పరిపాలనా కార్యకలాపాలపై అధ్యాపకులతో మరియు అధ్యాపకేతర సిబ్బందితో చర్చించి వారికీ మార్గనిర్దేశికము చేశారు. కళాశాల సమర్థవంతమైన నిర్వహణతో పాటు ప్రభుత్వ పథకాల సక్రమ అమలును నిర్ధారించడం ఈ తనిఖీ ముఖ్య ఉద్దేశమని కళాశాల ప్రిన్సిపాల్ డా ఎస్ లలిత ఈ సందర్భంగా తెలిపారు.



# ఇంటర్ ఫలితాల్లో 'న్యూక్లియస్' ప్రభంజనం

## ఎంఈసీ, సీఈసీ విభాగాల్లో స్టేట్ టాపర్లుగా విద్యార్థులు - ఎంపీసీ, బైపిసి లోనూ మార్కుల పంట ఫలితాల్లో సత్తా చాటిన న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 16 . (నంది పత్రిక ):**ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు.గురువారం విడుదలైన ఫలితాల్లో వివిధ విభాగాల్లో అత్యధిక మార్కులతో స్టేట్ టాపర్లుగా నిలిచి కళాశాల కీర్తిని చాటారు. ముఖ్యంగా ఎంఈసీ, సీఈసీ విభాగాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులను సొంతం చేసుకున్నారు. టాపర్లు వీరే.. జూనియర్ ఎంఈసీ: 500 మార్కులకు గాను పవిత్ర అవెంజలిన్ 495 మార్కులు సాధించి స్టేట్ టాపర్గా నిలవగా, లిఖిత (494), కావ్య (494),కుసుమ (492) తర్వాతి స్థానాల్లో నిలిచారు. మొత్తం ఐదుగురు 490కి పైగా మార్కులు సాధించారు.జూనియర్ సీఈసీ: మయేషా,తబసుమ్, కుముదిత 493 మార్కులతో స్టేట్ టాపర్లుగా నిలిచారు. జూనియర్ ఎంపీసీ: బి. ధరణి. 470. , కె.సాయి 466 మార్కులు సాధించగా.. మొత్తం 31 మంది విద్యార్థులు 460 మార్కులు దాటారు. జూనియర్ బైపీసీ: ఎస్. ఫౌజియ సయ్యద్ సన 4558 గాను 451 మార్కులతో సత్తా చాటారు.సీనియర్ ఎంపీసీ విభాగంలోనూ జోరు: సీనియర్ ఎంపీసీలో బి. పూజిత, ధరణి లక్ష్మి 1000కి గాను 989 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. డి.భాను (987), జి. తన్మయి రెడ్డి (986) ఉత్తమ ప్రతిభ కనబరిచారు.సీనియర్ బైపీసీలో ఎస్.రమ్మియా (985), బి.మౌనిక (982) అత్యధిక మార్కులు సాధించగా, సీనియర్ ఎంఈసీలో ఆర్.పి.ఉత్తేజ్ (965), సీఈసీలో సి.ఎల్.ఆర్.గాయత్రి (950) అత్యుత్తమ మార్కులు సాధించారు. అధ్యాపకుల కృషితోనే విజయం: అత్యధిక మార్కులతో విజయం సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ వాసుదేవరెడ్డి ఘనంగా అభినందించారు. క్రమశిక్షణతో కూడిన బోధన, విద్యార్థుల కఠోర శ్రమ, అధ్యాపకుల పర్యవేక్షణ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు. ఈ విజయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## అతివేగం బలికొనిపోయిన ప్రాణం 13 మందికి తీవ్ర గాయాలు





**బి. కోడూరు ఏప్రిల్ 16 (నంది పత్రిక ):**వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఒక మహిళ ప్రాణాలు కోల్పోగా, మరొక 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. పేదరికంతో కూలి పనులకు వెళ్లిన మహిళలపై ఆటోడ్రైవర్ నిర్లక్ష్యం కాలమైంది.రంగసముద్రం గ్రామ పంచాయతీ గిరినగర్‌కు చెందిన మహిళా కూలీలు బి.కోడూరు మండలం రాజుపాలెం సమీపంలోని రైతు పొలంలో మొక్కజొన్న కంకులు కోయడానికి గురువారం ఉదయం ఆటోలో వెళ్లారు. సుంకేసులపల్లె గ్రామానికి చెందిన రంగబాబు అనే డ్రైవర్‌కు చెందిన ఆటోలో వారు ప్రయాణించారు.రోజంతా కష్టపడి పని ముగించుకుని మధ్యాహ్నం తిరుగు ప్రయాణంలో ఉండగా ప్రమాదం సంభవించింది. రాజుపాలెం దాటిన తర్వాత డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా ఆటో నడిపి గుంతల్లో ఎగరేస్తుండగా మహిళలు పలుమార్లు హెచ్చరించినా వినిపించుకోలేదు. కొద్దిసేపట్లోనే అదుపు తప్పిన ఆటో రహదారి పక్కనున్న కాలువలో పడిపోయి పల్టీలు కొట్టింది. ఆటో మహిళలపై పడటంతో అందరూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పొట్టిపోగు జసింతమ్మకు తలకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమించగా, మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించే మార్గంలోనే ఆమె మృతిచెందింది. మిగిలిన బాధితులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు బి.కోడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ రంగబాబు పరారీలో ఉన్నట్లు సమాచారం. నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఈ విషాదానికి కారణమైన డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.

## మాజీ ఎమ్మెల్యే హౌస్ అరెస్టు

**బనగానపల్లె ఏప్రిల్ 16నందిపత్రిక** బనగానపల్లె అవుకు మెట్ట ఎస్ ఆర్ బీసి కాలనీ సమీపంలో రెండురోజుల క్రితం జరిగిన ఈద్గా కూల్చివేత ఘటనలో శాంతి భద్రతల సమస్యల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. ఈద్గా కూల్చివేత వైపు వెళ్ళకుండా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. శాంతిభద్రతలు నేపథ్యంలో గురువారం ఉదయమే ఆయన స్వగృహానికి వెళ్లి పోలీసులు ఆయనకు నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామిరెడ్డి మాట్లాడుతూ రాజకీయ దురుద్దేశంతో జరిగిన ఈద్గా కుల్చివేత ఘటనలను ఖండించారు.కార్యక్రమం లో అవుకు వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ముస్లిం సోదరులు అబ్దుల్ ఫైజ్ ఇతరులు పాల్గొన్నారు.

## ముస్సోరీలో శిక్షణకు వెళ్ళిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్16నంది పత్రిక** జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ పరిపాలన అకాడమీ ఆధ్వర్యంలో 2026 ఏప్రిల్ 13 నుండి 17 వరకు నిర్వహిస్తున్న “వర్తమాన మరియు భవిష్యత్తు అవసరాల కోసం సామర్థ్యాల నిర్మాణం” అనే అంశంపై ఒక వారంపాటు సాగే సేవాంతర శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పరిపాలనా వ్యవస్థలో ఆధునిక విధానాలు, సాంకేతిక వినియోగం, ప్రజా సేవల మెరుగుదల, సమర్థవంతమైన పాలన, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి వంటి కీలక అంశాలపై సమగ్ర శిక్షణ అందించడం జరుగుచున్నది. అదేవిధంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పరిపాలనలో మార్పులు, సవాళ్లను ఎదుర్కొనే విధానాలు, సామర్థ్యాల పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన సీనియర్ అధికారులతో కలిసి పాల్గొనడం ద్వారా ఉత్తమ పద్ధతులు, నూతన ఆలోచనలు, పరిపాలనా సంస్కరణలపై అవగాహన పెంపొందించుకునే అవకాశం లభించింది. ఈ శిక్షణ ద్వారా పొందిన విజ్ఞానం మరియు అనుభవాన్ని జిల్లా పరిపాలనలో వినియోగించి ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు దోహదపడుతుంది. తిరిగి ఏప్రిల్ 20న జిల్లాలో విధుల్లో పాల్గొననున్నారు.

## గుర్రపు డెక్క నుండి కంపోస్ట్ ఎరువు తయారీ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు అదనపు ఆదాయం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 16నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నిర్వహించిన సమీక్ష సమావేశంలో, నిర్దేశిత మండలాలలో కాలువలు మరియు డ్రైన్ల నుండి గుర్రపు డెక్క సేకరణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ, డ్వామా, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, వారం రోజులలో కాలువలు మూసివేయనున్న నేపథ్యంలో, కాలువలలో ఉన్న గుర్రపు డెక్కను పూర్తిగా సేకరించి కంపోస్ట్ తయారీ కేంద్రాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గుర్రపు డెక్క నుండి కంపోస్ట్ ఎరువు తయారీ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు అదనపు ఆదాయం అందించే వినూత్న కార్యక్రమాన్ని జిల్లా పరిపాలన చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తూ, ఇతర జిల్లాలు కూడా దీనిపై ఆసక్తి చూపుతున్నాయని పేర్కొన్నారు.కావున, సంబంధిత అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారం రోజుల్లోగా గ్రౌండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టంగా ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి.ఆర్.డి.ఏ పీడీ ఎం.ఎస్.ఎస్.వేణుగోపాల్, డ్వామా పీడీ డాక్టర్ కె.సి.హెచ్.అప్పారావు,, ఇరిగేషన్ మరియు డ్రైన్స్ శాఖ ఏఈలు, డీఈలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు17న రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పలు శంకుస్థాపనలుఅభివృద్ధి పనులకువర్చువల్ గా ప్రారంభిస్తారు:

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంబ్యూరో చీఫ్ : ఏప్రిల్ 16 నంది పత్రిక** భీమవరం పురపాలక సంఘ పరిధిలో దిగువ వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన మరియు ప్రారంభోత్స కార్యక్రమములను రేపు ఏప్రిల్ 17వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవణ్ కళ్యాణ్ వచువల్ గా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఏప్రిల్ 17వ తేదీ ఉదయం 11.00 గంటలకు ఈ కార్యక్రమాన్ని ఆదిత్య కాలేజీ, గంగానమ్మ గుడి వద్ద ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్చువల్ కార్యక్రమంలో 31వ వార్డు బలుసుమూడి వద్ద గల కొత్త రామాలయం నుండి 33వ వార్డులోని కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయం (డి.ఎన్.ఆర్. కాలేజ్ రోడ్) వరకు రూ.2 కోట్లతో నిర్మించిన సి.సి.రోడ్ ప్రారంభోత్సవం, కాళీపట్నం - భీమవరం రోడ్ (రాం-302)లోని కి.మీ 15/10 భీమవరం దొంగపిండి రోడ్డు (రాం-300) లోని కి.మీ 0/8 లను కలుపుతూ యనమదుర్రు ప్రధాన కాలువపై సాగునీటి వంతెనకు రూ. 17.4కోట్ల వ్యయంతో అప్రోచ్లను ఏర్పాటు చేయుటకు శంకుస్థాపన, కాళీపట్నం - భీమవరం రోడ్ (రాం-302)లోని కి.మీ 7/6 మరియు భీమవరం దొంగపిండి రోడ్ (రాం-300)లోని కి.మీ 8/6లు కలుపుతూ యనమదుర్రు ప్రధాన కాలువపై సాగునీటి వంతెనకు రూ.7.23 కోట్ల వ్యయంతో అప్రోచ్లను ఏర్పాటుచేయుటకు శంకుస్థాపన ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పలు రాష్ట్ర మంత్రులు, భీమవరం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, స్థానిక నాయకులు పాల్గొననున్నట్లు కలెక్టర్ తెలిపారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - డాక్టర్ నరసింహ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 16నంది పత్రిక** ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాగే వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉండటం వలన శీతల పానీయాలు తీసుకుంటూ జాగ్రత్తలు పాటించాలని ఆళ్లగడ్డ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ నరసింహ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ శిల్ప నగర్ లోనీ శారదా శిల్ప మందిరం ఆవరణంలో అర్బన్ హెల్త్ సెంటర్ వారు ప్రముఖ శిల్పి దురుగడ్డ రవీంద్రాచారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహ తమ సిబ్బందితో శిల్పకళా మందిరంలో పనిచేసే కార్మికులకు, శిల్పులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, రక్త పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం శారద శిల్పి మందిరం అదినేత దురుగడ్డ రవీంద్రాచారి మాట్లాడుతూ డాక్టర్లు ఉచిత వైద్య శిబిరం ద్వారా మా పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, వైద్యం అందించి, మందులు ఉచితంగా అందించడం మా అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మా ప్రాంతంలో సీజన్ల ప్రకారం నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం శిల్పి దురుగడ్డ రవీంద్ర చారి , సావిత్రమ్మ లు వైద్య సిబ్బందికి భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీవోస్ సహాధ్యక్షులు వి. దస్తగిరి రెడ్డి, సూపర్వైజర్ శాంతి ప్రసన్న, టీబీ విభాగం సూపర్వైజర్ పవన్ కుమార్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈట్ స్ట్రీట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్.

**ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేశాం. ఎమ్మెల్యే ఆరణి.**

**ప్రజలు, యాత్రికుల అనుకూలంగా ఉంటుంది. కలెక్టర్ వెంకటేశ్వర్లు.**

**నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా చర్యలు. కమిషనర్ ఎన్. మౌర్య**



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 16నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈట్ స్ట్రీట్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, కమిషనర్ ఎన్.మౌర్య గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు కోటి అరవై మూడు లక్షల రూపాయల నిధులతో 14 కంటైనర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని రకాల ఆహార పదార్థాలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చామని ఆయన తెలిపారు. స్థానికులు , భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తిరుపతిలో ప్రజలకు, యాత్రికులకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా ఈట్ స్ట్రీట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రుచి, నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. కుటుంబం మొత్తం సరదాగా ఇక్కడకు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా నేషనల్ హెల్త్ మిషన్, నగరపాలక సంస్థ నిధులతో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. నాణ్యత, శుభ్రతతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా కంటైనర్లు ఏర్పాటు చేశామని ఆమె చెప్పారు. మే 1వ తేదీ నుండి అన్ని దుకాణలు అందుబాటులోకి వస్తాయని ఆమె తెలిపారు. నగర ప్రజలతో పాటు యాత్రికులు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, మాజీ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు ప్రాపంచిక విద్యతోపాటు ధార్మిక విద్య అవసరం



**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 16,నంది పత్రిక** పిల్లలకు ప్రాపంచిక విద్యతోపాటు ధార్మిక విద్యకూడా ఎంతో అవసరం ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఈద్గా మసీదు నందు పట్టణ ప్రముఖులు ధార్మిక పండితులు మతపెద్దల సమక్షంలో కేరళ రాష్ట్రానికి చెందిన దారులు హుదా యూనివర్సిటీ కి సంబంధించి విద్యార్థుల ప్రవేశ దరఖాస్తు ఆహ్వాన గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక దేశం అభివృద్ధి చెందాలన్నా శాంతియుతంగా ఉండాలన్న నేటితరం యువతలో ప్రాపంచిక విద్య ఎంతో ముఖ్యమని అలాగే ప్రాపంచిక విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్య కూడా అలవడితే ఆవేశాలకు లోను కాకుండా విజ్ఞతతో యువత నడుచుకుంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ పరిసర ప్రాంత ముస్లిం నూర్ భాషాల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులతో పాటు ఆధ్యాత్మిక పండితులు హాఫిజ్ సాదిక్, హాఫిజ్ ఉస్మాన్, తబ్లీక్ జమాత్ అమీర్ సాబ్ అక్బర్ హజరత్, ఎల్ఐసి గౌస్, మస్జిద్, హుస్సేన్ మస్జిద్ మౌజన్ హుస్సేన్ భాష, నేలంపాడు మస్జిద్ ముతవల్లి గుండుసా తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై తండ్రులు అవగాహన కలిగి ఉండాలి - సిడిపిఓ తేజేశ్వరి

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 16,నంది పత్రిక** కుటుంబంలో పోషకాహారంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఆళ్లగడ్డ సిడిపిఓ తేజేశ్వరి తెలిపారు. గురువారం పోషణ పక్వాడాలో బాగంగా ఆళ్లగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం నందు కుటుంబ పోషణలో తండ్రుల పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని ఆచరించడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు దరిచేరవన్నారు. పిల్లలకోసం తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించి వారి బంగారు భవిష్యత్ కు తోడ్పాటు అందించాలన్నారు. అలాగే సెల్ ఫోన్ లకు పిల్లలను దూరంగా ఉంచాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ అర్బన్ సూపర్వైజర్ దస్తగిరమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి





## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 64 లక్షల టన్నుల ఆక్వా ఉత్పత్తులు అందిస్తున్న రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు

## కేంద్ర ఫిషరీస్, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖ సెక్రటరీ డా. అభిలక్ష్ లిఖీ తెలిపారు .

## జిల్లాలోఆక్వా కల్చర్ రంగ అభివృద్ధికి సమావేశాలు నిరంతరం నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ఏప్రిల్ 16నంది పత్రిక** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ క్లస్టర్" సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ బిజయ్ కుమార్ బెహన్, రాష్ట్ర వ్యవసాయ మరియు సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రామ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం భీమవరం బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ క్లస్టర్ అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి, సుస్థిర సాగు పద్ధతుల ప్రోత్సాహం లక్ష్యంగా నిర్వహించబడింది. ప్రారంభంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ బిజయ్ కుమార్ బెహన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గత ఐదు సంవత్సరాల్లో క్లస్టర్ సాధించిన పురోగతి, ఇంకా చేపట్టాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులతో నేరుగా సంభాషించి వారి సమస్యలు, సవాళ్లను తెలుసుకొని తక్షణ పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్లస్టర్ స్థాయిలో రైతులు పరస్పరం సహకరించి సమిష్టి సాగు విధానాలు అనుసరించడం ద్వారా ఉత్పత్తి ఖర్చులు తగ్గించి లాభాలు పెంచుకోవచ్చని సూచించారు.కేంద్ర సెక్రటరీ డా.అభిలక్ష్ లిఖీ మాట్లాడుతూ ఆక్వాకల్చర్ రంగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా రొయ్యల సాగులో ఆధునిక సాంకేతికతలను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధ్యమని తెలిపారు. ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ( ఎం ఎం ఎస్ వై ) కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.2000 కోట్లలో భాగంగా ఇప్పటికే రూ.600 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అదనంగా రూ.500 కోట్లు బోట్లు, వలలు, ఆధునిక సాంకేతికత, ఇతర కార్యక్రమాలకు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ పథకాన్ని మరో ఐదు సంవత్సరాలు పొడిగించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. దేశీయ మార్కెటింగ్ విస్తరణకు చర్యలు తీసుకుంటామని, మిలటరీ, మిడ్‌డే మీల్స్ వంటి రంగాల్లో ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఆక్వా రంగంలో జీఎస్టీ తగ్గింపుపై కూడా చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు విదేశీ ఆక్వా పద్ధతులపై అవగాహన కల్పించేందుకు స్టడీ టూర్లు నిర్వహించే యోచన ఉందన్నారు. ఐస్ ల్యాండింగ్ డైరీ క్లస్టర్లో ఫిష్ లోని అన్ని టిష్యూలను వినియోగిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఐస్ ల్యాండింగ్ తో టైఅప్ పెట్టుకుని ఆక్వా కల్చర్ లో వస్తున్న 16 లక్షల టన్నుల షీవ్ రద్దును ఎలా సద్వినియోగం చేసుకుంటే బాగుంటుందో ఆలోచన చేస్తామన్నారు. రాష్ట్ర వ్యవసాయ మరియు సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆక్వా రంగంలో ఎంతో అభివృద్ధి సాధించింది అన్నారు. జిల్లాలో ఆక్వా రైతులు 83% తమ చెరువులను రిజిస్ట్రేషన్ చేయించు కున్నారని ఇంకను 17% రైతులు తమ చెరువులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు. ఆక్వా రైతాంగం తమ చెరువులను నూరు శాతం రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. అలాగే, సబ్సిడీలు, ముఖ్యంగా విద్యుత్ సబ్సిడీ వంటి ప్రభుత్వ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకొని రైతులు తమ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచించారు. జిల్లాలో ఆక్వా రంగం విశేష అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో రూపాయి మార్పిడి విలువ ప్రభావంతో రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ఉత్పత్తి ఖర్చులను తగ్గించడం ద్వారా మాత్రమే అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ సాధ్యమని స్పష్టం చేశారు.ఫిషరీస్ రంగంలో సాంకేతిక మరియు విధాన సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు శాస్త్రవేత్తల సహకారం అవసరమని తెలిపారు. ఉప ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా ఆదాయాన్ని పెంచే అవకాశాలు ఉన్నాయని సూచించారు. దేశంలో ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో పోటీకి తగిన సామర్థ్యం పెంపు అవసరమని తెలిపారు.రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రామ శంకర్ నాయక్ మాట్లాడుతూ, ఆక్వా రైతులకు నాణ్యమైన సీడ్ మరియు ఫీడ్ వినియోగం ప్రాముఖ్యత, నీటి నాణ్యత నిర్వహణ పద్ధతులు, వ్యాధుల నివారణ మరియు నియంత్రణ చర్యలు, మార్కెటింగ్ సదుపాయాలు, ఎగుమతి అవకాశాలు, అలాగే ప్రభుత్వ పథకాల వివరాలు మరియు సబ్సిడీల వినియోగంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఫిషరీస్ రంగంలో దేశవ్యాప్తంగా ప్రముఖ స్థానం సంపాదించిందని, ముఖ్యంగా లైవ్‌స్టాక్ మరియు ఫిషరీస్ రంగాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. భీమవరం ప్రాంతంలో ఆక్వా రంగం పరిశ్రమ స్థాయిలో అభివృద్ధి చెందినప్పటికీ, ఇంకా కొన్ని వ్యవస్థాపక లోపాలు ఉన్నాయని గుర్తించారు. వాటిని సరిదిద్దేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మెరుగైన ప్రమాణాలు (సర్టిఫికేషన్), నాణ్యత నియంత్రణ, ఆధునిక సాంకేతికతల వినియోగం ద్వారా రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఆక్వా చెరువుల నమోదును తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జిల్లాలో ఆక్వాకల్చర్ రంగ అభివృద్ధికి ఇలాంటి సమావేశాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు కలెక్టరేట్ ప్రాంగణంలో ఆక్వా ఎక్స్చేంజ్ సంస్థ ఏర్పాటు చేసిన ఆధునిక యంత్ర పరికరాల ప్రదర్శనను అధికారులు పరిశీలించారు. పవర్ మాన్, ఏపీ ఎఫ్‌సి, స్మార్ట్ స్టార్టర్, స్టాటిక్ ఫీడర్, ఫీడ్ మిక్సర్, ఆక్వా బోర్డ్ వంటి పరికరాల వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే "కౌంట్ 366" మొబైల్ యాప్ ద్వారా చెరువుల పరిస్థితులను రియల్ టైమ్‌లో పర్యవేక్షించడం, రొయ్యల వ్యాధులను ముందుగానే గుర్తించడం, ఖర్చులను నియంత్రించడం, అధిక దిగుబడులు సాధించడం వంటి అంశాలను నిర్వాహకులు వివరించారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, ఆక్వాకల్చర్ నిపుణులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు..







# సచివాలయంలో గ్రామ సభ ఏర్పాటు

### రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ మణి



**కుప్పం, (నంది పత్రిక ) ఏప్రిల్ 16** : కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ సచివాలయం లో గురువారం రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన పంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యత లు స్వీకరించిన మండల వ్యవసాయ శాఖ అధికారి పయాజ్ భాష , రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, పంచాయతీ కార్యదర్శి మురళి, స్థానిక సమన్వయ కమిటీ సభ్యులు మునిరత్నం, బీరప్ప, బాలు,వినోద్,వెంకటాచలం, తిమ్మప్ప, రమేష్, చంద్రబాబు, రామస్వామి,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ మానవతా కార్యక్రమాలకు, 8.50,000 వేల రూపాయలు సేకరించడం అభినందనీయం:

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 16నంది పత్రిక** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న మానవతా కార్యక్రమాలకు రూ. 8,50,000 నిధులు సేకరించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో, రూ. 8,50,000 విలువైన మోడల్ చెక్కును పశ్చిమ గోదావరి రెడ్ క్రాస్ చైర్మన్ డా. భద్రిరాజు మరియు వైస్ చైర్మన్ వబిలిసెట్టి కనకరాజులకు జిల్లా కలెక్టర్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సంస్థ మానవతా సేవలలో విశేష పాత్ర పోషిస్తోందని, సేకరించిన నిధులు జిల్లాలో ఆ సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. సమాజంలోని అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సేవలు ఎంతో కీలకమని, ఈ సహకారం ద్వారా మరిన్ని ప్రాణాలను రక్షించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ప్రశంసించిన కలెక్టర్, నిధుల సేకరణతో పాటు జిల్లాలోని 16 మండలాల్లో నిర్వహించిన రక్తదాన శిబిరాల ద్వారా 500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం గొప్ప విషయం అన్నారు. ఈ రక్తదాన శిబిరాల ద్వారా అనేకమంది రోగులకు ప్రాణాధారంగా నిలిచినందుకు విద్యాశాఖ అధికారుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 20 మండలాలకు చెందిన మండల విద్యాధికారులకు కలెక్టర్ అభినందన పత్రాలను అందజేశారు. విద్యాశాఖ అధికారులు సమాజానికి సేవ చేసే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ఆదర్శప్రాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి పీ.శ్యాంసుందర్, వివిధ మండలాల నుండి వచ్చిన మండల విద్యాధికారులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు100 శాతం సాధించే దిశగా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంబ్యూరో చీఫ్ : ఏప్రిల్ 16నంది పత్రిక .** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు 100 శాతం సాధించే దిశగా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. అలాగే పదవ తరగతి అనంతరం పాలిటెక్నిక్, వృత్తి విద్యా కోర్సులపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించాలని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా, మండల స్థాయి విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన జరుగుతోందని, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించే బదులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని తల్లిదండ్రులను నమ్మబలికాలని అన్నారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు కలిగించే కోర్సులపై ఉపాధ్యాయులు మార్గనిర్దేశనం చేయాలని, ముఖ్యంగా పాలిటెక్నిక్ మరియు వృత్తి విద్యా కోర్సుల ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నైపుణ్య ఆధారిత విద్యకు విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డ్రాప్‌ఔట్‌లు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేయాలని, అంగన్‌వాడి కేంద్రాల్లో చదువుతున్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా సమన్వయం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా "మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసంబడివైపు ఒక అడుగు" అనే గోడపత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.నారాయణ, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి పి. శ్యామసుందర్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.నారాయణ, సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ పి.శ్యాంసుందర్, స్వర్ణ గ్రామ వార్డు సచివాలయ అధికారి వై. దోసి రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ నరసాపురానికి అధికారుల నిరంతరాయంగా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 16 నంది పత్రిక** భీమవరం కలెక్టర్ ఛాంబర్ నుండి గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నరసాపురం చెత్త సేకరణపై నరసాపురం ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎంపీడీవో, స్వర్ణ అవార్డు శానిటరీ సెక్రటరీలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నరసాపురం పట్టణంలో నానాటికి పెరిగిపోతున్న చెత్తను తొలగించేందుకు ఇప్పటికే 40 టన్నుల చెత్తను వివిధ ప్రదేశాల్లోని డంపింగ్ యార్డ్‌కు తరలించడం జరిగిందన్నారు. ప్రజలు కచ్చితంగా తడి, పొడి చెత్తలను వేరు చేసి ఇచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తొలుత సమీపంలోని ఖాళీ ప్రదేశాల్లో చెత్తను డంప్ చేసి, అనంతరం దగ్గరగా ఉన్న డంపింగ్ యార్డ్‌కు తరలించాలని సూచించారు. నర్సాపురం పట్టణ పరిధిలోని 15 సచివాలయాలలో సిబ్బందితో ముగ్గురు చొప్పున టీములుగా ఏర్పాటు చేసి ఎంపీడీవో పరివేక్షించేలా ఆదేశించారు. రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తీసుకోవాలని, ప్రజలు చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి మాత్రమే అప్పగించాలని తెలిపారు. జూమ్ కన్ఫరెన్స్ లో. ఆర్డిఓ దాసిరాజు, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎంపీడీవో, స్వర్ణ వార్డు శానిటరీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.



# బద్వేలు అభివృద్ధిపై సీఎం చంద్రబాబుతో చెరుకూరి రవి కుమార్ నాయుడు భేటీ

**బద్వేల్, ఏప్రిల్ 16 (నంది పత్రిక ):**బద్వేలు యువ నాయకుడు చెరుకూరి రవి కుమార్ నాయుడు కుటుంబ సమేతంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 20వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలు సేవా కార్యక్రమాల గురించి వివరించారు.అమరావతికి చట్టబద్ధత కల్పించి రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేసినందుకు ముఖ్యమంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలనలో దూరదృష్టితో తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశంసించారు. అనంతరం బద్వేలు నియోజకవర్గ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సవివరంగా చర్చించి, ప్రజల ఆశలు–ఆకాంక్షలను వివరించారు. బద్వేలు సమగ్ర అభివృద్ధి కోసం త్వరితగతిన సరైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిని వినయపూర్వకంగా అభ్యర్థించారు.ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ముఖ్య అంశాలను పొందుపరిచిన వినతి పత్రాన్ని సమర్పించి, రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు అందించాలని కోరారు.ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి పట్ల తమ కట్టుబాటును వ్యక్తం చేస్తూ, బద్వేలు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని చెరుకూరి రవి కుమార్ నాయుడు తెలిపారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com